
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 29,జూన్ 2024 16 పేజీలు



## విద్యార్థుల పట్ల నిరంతరం పర్యవేక్షణ ఉండాలి



జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే 16లో..

# కబ్జాల కథ కంచికేనా?



- అటకెక్కిన భువనగిరి ఊరచెరువు
- కట్టు కాలువ కబ్జాల ఫైల్
- హద్దులు నిర్ణయిస్తామని హడావుడి చేసిన అధికారులు
- ప్రభుత్వ భూములను కబ్జా చేసిన అక్రమార్కులు
- అన్యాక్రాంతం అవుతున్న సర్కారు భూములు
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- ఊర చెరువుకు నలువైపులా వెలుస్తున్న కబ్జాలు

**భువనగిరి, ప్రభాతవార్త :** తప్పిన కొద్ది చెరువు శిఖం, కుంట శిఖం అక్రమార్కుల బాగోతం వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. జిల్లా కేంద్రానికి నడిబొడ్డున ఉన్న ఊరచెరువులో రియాల్టర్‌లు చెరువుకు నలువైపులా కబ్జాలు చేస్తూ దర్జాగా పక్కా బీటీ రోడ్ల ఏర్పాటుతో పాటు సైడ్ డ్రైన్‌లు, విద్యుత్ స్థంభాలను నాటిస్తున్న సంఘటనలు సైతం లేకపోలేదు. ఇదే మండలంలోని కొడాయిగూడెం ఊరచెరువులో కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు అక్రమంగా చెరువు శిఖం భూమిలోకి ప్రవేశించడమే కాకుండా దర్జాగా కబ్జాచేస్తూ ఫెన్సింగ్ వేసే కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఇదే పరిస్థితి గుండాల, రామన్నపేట, చౌటుప్పల్, ఆత్మకూరు(ఎం), మోత్కూర్ తదితర మండలాల్లోని చెరువు శిఖం, కుంట శిఖం భూములు ఆక్రమణలకు గురవుతున్నట్లు స్పష్టంగా అటు రెవెన్యూ అధికారులకు, ఇటు ఇరిగేషన్ అదికారులకు ఫిర్యాదులు వెళ్ళినా అటు వైపు దృష్టి సారించిన సాహసం చేయకపోవడం వెనుక అనేక అనుమానాలు తావిస్తున్నాయి.

2లో..

## చింతపల్లి విద్యాశాఖలో
# విచిత్ర ప్రమోషన్‌లు!




2లో...



- మరణించిన ఉపాధ్యాయునికి ప్రమోషన్
- విధుల కేటాయింపు చేస్తూ సర్క్యూలర్ జారీ
- ఇది చూసి నవ్వుకుంటున్న ఉపాధ్యాయులు
- ఇదేమి చిత్రమో చదువుల సార్లే సెలవివ్వాలి

## మోతమోగుతున్న
# కూరగాయల ధరలు

2 లో..



**శాలిగౌరారం, జూన్28, ప్రభాతవార్త :** అమ్మపోతే అడవి .. కొనబోతే కొరివి అన్న చందంగా తయారైంది కూరగాయల ధరలు. మధ్యతరగతి ప్రజలకు కూరగాయ ధరలతో మంట ఎక్కుతుంది. మనకు నిత్యం నిత్యావసరాల్లో భాగంగా కూరగాయలు తప్పనిసరి. దాంతో పెరిగిన కూరగాయల ధరలతో కొనలేని స్థితిలో సామాన్యజనులు, కూలీలు అవస్థలు పడుతున్నారు. కూరగాయల ధరలు కూడా కొండెక్కాయి.

- ఉల్లి ఘాటాయే !
- ఆందోళన చెందుతున్న పేద మధ్య తరగతి ప్రజలు
- అమ్మబోతే అడవి .. కొనబోతే కొరివి అన్నచందంగా సామాన్యులు

# కబ్జాల కథ కంచికేనా!

మొదటి పేజీ తరువాయి

జిల్లా కేంద్రంలోనే కోట్లాది రూపాయలు విలువ చేసే ఊర చెరువు, దర్జాగా ఆక్రమణకు గురవుతున్నట్లు ఏకంగా ఇరిగేషన్ శాఖ అధికారులు లిఖిత పూర్వకంగా స్థానిక రెవెన్యూ అధికారులకు నివేదికలు పంపించిన స్థానిక రెవెన్యూ అధికార యంత్రాంగంలో మాత్రం ఎటువంటి చలనం లేకపోవడం గమనార్హం. ఆర్డీవో ఆఫీసుకు సమీపంలోనే కట్టుకాలువను కొంతమంది కబ్జా చేస్తూ ఆక్రమించుకునే ప్రయత్నాలు చేయడమే కాకుండా వరద కాలువ ఆనవాళ్ళు లేకుండా ధ్వంసం చేయడంతో పాటు ప్లాట్‌లను చేసే కార్యక్రమానికి అనువుగా కల్వర్ట్‌లను నిర్మించే ప్రయత్నం చేశారు. ఇటీవల ఈ సమాచారం అందుకున్న ఇరిగేషన్ శాఖ అధికారులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా భువనగిరి మండల రెవెన్యూ అధికారులకు నివేదించారు. సాక్షాత్తు ఇరిగేషన్ అధికారులు చెరువు శిఖం, కుంట శిఖం భూములు ఆక్రమణకు గురవుతున్నాయని పలు మార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఆ శాఖ అధికారుల్లో చలనం లేకపోవడమే కాకుండా కబ్జాలకు పాల్పడే వ్యక్తులకే కొమ్ముకాస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వం సాగునీటి వనరులను నిల్వ చేయాలనే మహోన్నత లక్ష్యంతో నాలుగు విడతలుగా నిర్వహించిన మిషన్ కాకతీయ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి జిల్లాలో 4,456 చెరువులు ఉండగా, అందులో రూ.1220 కోట్లతో 3362 చెరువులను మరమ్మత్తులు చేసినట్లు ఇరిగేషన్ శాఖ అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వం ఒక వైపు చెరువు, కుంటల అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా .. రాజధానికి సమీపంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాపరిధిలోని కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు, చెరువు, కుంట శిఖం భూములపై కన్నేసి ఆక్రమించుకుంటున్న అటువైపు దృష్టి సారించే నాధుడే కరువయ్యారు. జిల్లా నడిబొడ్డునే కోట్లాది రూపాయల విలువ చేసే ఊరచెరువు దర్జాగా కబ్జాకు గురవుతున్నా సంబంధిత అధికారులు అటువైపు దృష్టి సారించకపోవడమే కాకుండా హద్దులు నిర్ణయిస్తున్నామని హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప ఆక్రమణదారులపై చర్యలు తీసుకోలేకపోతున్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించడమేకాకుండా సాక్షాత్తు నీటి వనరులు, కబ్జాకు గురయ్యే వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హై కోర్టు సైతం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా రెవెన్యూ శాఖలో మాత్రం ఎటువంటి చలనం గలగకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా గుండాల మండలంలోని పెద్దపడిశాల, వెల్మజాల, గుండాల, సుద్దాల, ఊరచెరువులకు సమీపంలోనే కొంతమంది పట్టాదారులు తమ భూములను రియాల్టర్‌లకు అమ్ముకుంటుండడంతో వాటిని సాకుగా చూపుతూ రియలేస్టేటర్‌లు దర్జాగా చెరువు శిఖం భూములను కబ్జా చేసే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి చిన్ననీటి వనరులను కబ్జాదారిలో నుంచి కాపాడమమే కాకుండా ఎఫ్‌టీఎల్ లెవెల్‌లను మార్కింగ్ చేయడంతో పాటు హద్దు రాళ్ల నిర్ణయించి ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి ఏ మేరకు చేయూత అందిస్తారో వేచి చూడాల్సిందే.





# మోతమోగుతున్న కూరగాయల ధరలు

మొదటి పేజీ తరువాయి

పేదలు తినే టమాటా ధర రూ.80 కిలో, పచ్చిమిర్చి రూ.120 కిలో పలకడంతో జనం కారంతో ఎల్లిపాయలతో కలిపి తినే దుస్థితి దాపురించింది. ఉల్లిగడ్డల ధరలు రోజు రోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. దీంతో తిందామంటే తిండి లేదు. కొందామంటే డబ్బులు లేవని జనం అలమటిస్తున్నారు. నిత్యం కూరల్లో ఉపయోగించే ఉల్లిగడ్డ, టమాటా ధరలు ఆకాశాన్ని అంటాయి. ప్రతి రోజు ఏ వంట చేసినా తప్పకుండా కూరగాయలతో పాటు ఆకుకూరలు, వంటలు ఇతర ఏ కూర చేయాలన్న మహిళలు ఇంట్లో తప్పకుండా ఉల్లిగడ్డ, టమాటా ఉండాల్సిందే. అలాంటి టమాటా, ఉల్లి ధరలు సామాన్య ప్రజలకు అందనంత దూరంలో ఆకాశాన్ని అంటాయి. ప్రస్తుతం మార్కెట్‌లో మిగతా కూరగాయల కంటే టమాటా, ఉల్లిగడ్డ ధరలు విపరీతంగా పెరిగాయి. కిలో టమాటా ధర రూ.80 పలుకుతుంది. అదేవిధంగా ఉల్లిగడ్డ ప్రస్తుతం 40 నుంచి రూ.50 వరకు ధర పలుకుతోంది. ఈ విదంగా ఉల్లిగడ్డ టమాటాలను ప్రతి నిత్యం ఉపయోగించి ఆహారపు వస్తువుగా ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఎలాంటి కూరలు అయినా రుచి కోసం వేసుకోవడానికి ఉపయోగించే టమాటా, ఉల్లిగడ్డ ధరలు అమాంతం పెరగడంతో సామాన్య ప్రజలు కొనుగోలు చేసి తినలేని పరిస్థితి ఏర్పడింది. రెక్కాడితే కానీ డొక్కడని పేద ప్రజలు కూలీ, కాయ కష్టం ప్రతిరోజు చేసుకుని శ్రమ చేసి ఇంటికి వస్తే తినడానికి సంతృప్తికరంగా తిండి లేదు. అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్న చందంగా పేద ప్రజలు కొట్టుమిట్లాడుతున్నారు. పరిస్థితులకు అనుకూలంగా వర్షాభావ పరిస్థితులు ఇటీవల అకాల వర్షాలతో ఉల్లిగడ్డ, టమాటా ధరలు పెరుగుతున్నట్లు మార్కెట్‌లో దిగుమతి తగ్గిపోవడంతో ధరలు పెరిగాయని వ్యాపారస్తులు అంటున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించకోకపోవడం వలన కూరగాయలు, ఆకుకూరలు ధరలతో పాటు కిరాణా షాపుల్లో పప్పు, నూనె దరలు పెరిగిపోతున్నాయని పేద, మధ్య తరగతి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు ధరలను అదుపు చేయాల్సిన బాధ్యత ఉన్నప్పటికి ప్రభుత్వాలు అలసత్వం వలన ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆరోపిస్తున్నారు. టమాటా, ఉల్లిగడ్డ ధరలతో పాటు పచ్చిమిర్చి, క్యాప్సికం, ఆకుకూరలు ధరలు దడ పుట్టిస్తున్నాయని పేద ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పెరుగుతున్న నిత్యావసర ధరలను నియంత్రించాలని, టమాటా, ఉల్లి ధరలను తగ్గించాలని పేద ప్రజలు కోరుతున్నారు.

# చింతపల్లిలో విద్యాశాఖలో విచిత్ర ప్రమోషన్‌లు...!

**చింతపల్లి, 28జూన్, ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా చింతపల్లి మండల విద్యాశాఖవారు విడుదల చేసిన ఉపాధ్యాయుల ప్రమోషన్ల విధుల కేటాయింపు సర్క్యులర్‌ను చూస్తే ఎవరికైనా దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ కావాల్సిందే. ఇప్పటివరకు అక్రమ మార్గంలో అవినీతితో, నకిలీ సర్వీస్ సర్టిఫికెట్‌లతో ప్రమోషన్లు పొందినవారిని, ఇచ్చినవారిని చూసి ఉంటారు. కానీ చింతపల్లి మండల విద్యాశాఖ అధికారులు ప్రకటించిన ప్రమోషన్‌ల జాబితా చూస్తే అవ్వాకవడమే కాదు ఆశ్చర్యపోక తప్పదు. వివరాల్లోకి వెళితే.. గురువారం విద్యాశాఖ విడుదల చేసిన ఉపాధ్యాయుల ప్రమోషన్ల జాబితాలో చింతపల్లి మండలం కొర్రమాన్సింగ్ తండా కేంద్ర ప్రాథమిక పాఠశాలలో 2015 నుండి 2024 ఫిబ్రవరి 16 వరకు మ్యాథ్స్ టీచర్‌గా విధులు నిర్వహించిన కె. శివరంగాచారి ఫిబ్రవరిలో 17న దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కానీ మల్టి జోన్ 2లో భాగంగా డిండి మండలం గోనబోయినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మృతి చెందిన శివరంగాచారికి మ్యాథ్స్ టీచర్‌గా ప్రమోషన్ ఇచ్చి, ఈ నెల 27న పాఠశాలలో రిపోర్టు చేసి జాయిన్ కావాలని ఆదేశాలు జారీ చేశారు. ఇది చూసిన తోటి ఉపాధ్యాయులు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. 4 నెలల క్రితం చనిపోయిన ఉపాధ్యాయునికి ప్రమోషన్ ఎలా ఇచ్చారు? జాయినింగ్ ఆర్డర్ ఎలా వచ్చిందో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. ఒక ఉపాధ్యాయునికి ప్రమోషన్ ఇవ్వాలంటే అతని జాయినింగ్ నుండి నేటివరకు ఎన్ని సంవత్సరాలుగా అంటే ప్రమోషన్ ఇచ్చేవరకు ఎంత సీనియార్టీ ఉందో సీనియార్టీ జాబితాను ఎంఈవో ఆఫీస్‌నుండి డిఈవో ఆఫీస్‌కు పంపుతారు. అనంతరం సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేసి సర్వీస్ బుక్ వెరిఫికేషన్ చేస్తారు. అనంతరం ప్రమోషన్ ఏ పాఠశాలలో విధులు నిర్వహించాలను కుంటున్నారో ఒక డేట్ ఇచ్చి అప్లై చేసుకోమంటారు. వారికి వచ్చిన పాయింట్ల ప్రకారంగా మెరిట్ ప్రకారంగా స్కూల్ అలాట్ చేస్తారు. రీ కౌన్సిలింగ్‌లో భాగంగా వారికి పాఠశాలలు కేటాయిస్తారు. కానీ ఈ తతంగమంతా జరగకముందే నాలుగ నెలల క్రితం మరణించిన ఉపాధ్యాయుడు ప్రమోషన్‌కు అప్లై చేసుకోకుండా ప్రమోషన్‌లు ఇవ్వడంపై మండల విద్యాశాఖ పనితీరుపై ఇప్పటికే అనేక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఈ ప్రమోషన్‌ల జాబితా మండల విద్యా వ్యవస్థను మరింత దిగజార్చేలా ఉందని మాట్లాడుకోవడం గమనార్హం.

**ఎంఈవో గురువారావు వివరణ:**

ఇది కేవలం సాంకేతిక లోపం మాత్రమే. మేము ఫిబ్రవరి నెలలోనే శివరంగాచారి రోడ్డు ప్రమాదంల మరణించినట్టు మెమో రిపోర్టు ఇచ్చాం. సీనియార్టీ లిస్టులో రిమూవ్ కూడా చేశాము. ప్రమోషన్ లిస్టులో పేరు అలాట్ అయ్యిందంటే కేవలం సాంకేతిక లోపం మాత్రమే.



# ఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు ఐటిడిఏ పీవో అభినందన

## -లాప్‌టాప్‌లు బహూకరణ

**భద్రాచలం, ప్రభాతవార్త :**



ప్రతి విద్యార్థి ఏకాగ్రత కోల్పోకుండా తోటి స్నేహితులను మంచివారితో స్నేహం చేసుకుని చదువు పట్ల మక్కువ చూపించి తాను అనుకున్నది సాధించేతవరకు ప్రయత్నం చేస్తూనే ఉండి భవిష్యత్తులో పై చదువులు చదివి జీవితాన్ని సార్ధకత చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో ఇల్లందు మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ధారావత్ రవికుమార్, ఖమ్మం జిల్లాలోని పాలేరులోని జవహార్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి నుంచి 10 వతరగతి వరకు చదవి, 10వ తరగతిలో 10/10 గ్రేడ్ సాధించి, ఐఐటీ బాసరలో సీట్ సంపాదించి బీ.టెక్ చదివి అనంతరం, గేట్ ఎంట్రెన్స్ రాసి 32 మార్కులతో ఉత్తీర్ణత పొంది, 8300 ర్యాంకు రావడంతో ఐఐటి బొంబాయిలో సీటు రావడం జరిగిందని, ప్రస్తుతం ఆ విద్యార్థి ఎం.టెక్ చదవడానికి బొంబాయి వెళుతున్నందున, గిరిజన సంక్షేమ శాఖ తరుపున ల్యాప్‌టాప్‌ను అందించడం జరిగిందని అన్నారు. ఎంటెక్ కోర్సులో అత్యుత్తమ మార్కులతో పాసై మంచి పేరు తేవాలని, మంచి ర్యాంకు సాధించిన అతనికి సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ సమక్షంలో లాప్‌టాప్‌ను అందించి ఈ విద్యార్థిపై చదువులు చదవడానికి గిరిజన సంక్షేమశాఖ ద్వారా ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. అత్యుత్తమ ర్యాంకు సాధించి బొంబాయి ఐఐటీలో సీటు రావడానికి కృషి చేసిన తల్లిదండ్రులకు, కళాశాల ప్రిన్సిపల్‌లకు, అధ్యాపకులకు, విద్యార్థిని అభినందించారు. తెలంగాణ గురుకుల డిగ్రీ కళాశాల (బాలికలు) కొత్తగూడెంలో మండల గొల్లగూడెం గ్రామానికి చెందిన పాయం ప్రవళిక (సీఏటీ -ఎంబీఏ), కోర్సులో 66.44 శాతం సాధించి కలకత్తాలో సీటు సంపాదించినందుకు ల్యాప్‌టాప్ బహుకరిస్తానని, గతంలో పనిచేసిన ఐటీడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ హామీ ఇచ్చినందున ఆ విద్యార్థినికి కొరియర్ ద్వారా లాప్‌టాప్ అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, విద్యార్థిని తండ్రి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# 33కేవీ స్విచ్ స్టేషన్ ప్రారంభోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28 :**

సింగరేణి సంస్థ మణుగూరు బంగ్లాస్ ఏరియాలో నూతనంగా నిర్మించిన 33కేవీ స్విచ్ స్టేషన్‌ను ఏరియా జీఎం దుర్గం రామచందర్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో రూ.30లక్షలతో స్విచ్ స్టేషన్ నిర్మించడం జరిగిందన్నారు. విద్యుత్ అంతరాయాన్ని తగ్గించడం కోసమే ప్రత్యేకంగా స్విచ్ స్టేషన్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. మణుగూరు ఏరియాలోని 2500 క్వార్టర్లతో పాటు ఏరియా ఆస్పత్రి, కమ్యూనిటీహాలుకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, వీరభద్రరావు, ఎస్.రమేష్, మధునాయక్, అనురాధ, బాబు, వీరభద్రుడు, రాజేశ్వరరావు, శేషగిరిరావు, మధుసూదన్, శోభన్‌బాబు, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వి.కృష్ణంరాజు, మేకల ఈశ్వరరావు, సీఎంవోఏఐ అధ్యక్షులు కృష్ణమూర్తి



తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామాకానికి ధరఖాస్తుల స్వీకరణ

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 28:*

హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామాకానికి దరఖాస్తు లను జులై 3వ తేదీ వరకు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో తెలుగు 1, ఇంగ్లీష్ 2, కామర్స్ 2, కంప్యూటర్‌సైన్స్, కంప్యూటర్ అప్లికేష్ 1, పొలిటికల్ సైన్స్ 1, బోటనీ 1, జువాలజీ 1 సబ్జెక్టుల నియామాకానికి పీహెచ్‌డీ, నీట్, సెట్ గల వారికి అధిక ప్రాదాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. సంబంధింత సబ్జెక్టులలో ఫీజీ నందు 55 శాతం ఉత్తీర్ణులై ఉండాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలన్నారు. ఇంటర్వ్యూ తేదీ ధరఖాస్తుల స్వీకరణ అనంతరం తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు.

## అంగన్‌వాడీల్లో చిన్నారులకు అన్నప్రసన

*బీబీనగర్, జూన్ 28 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు శుక్రవారం సామూహిక అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్ ఎ.శోభారాణి మాట్లాడుతూ బిడ్డకు ఆరు నెలల వరకే తల్లిపాలు ఇవ్వాలని, మరి ఎలాంటి ద్రవ పదార్థాలను త్రాగించరాదని సూచించారు. ఆనంద్ దాటిన తర్వాత అదనపు ఆహారం ప్రారంభించాలని, ప్రతి బిడ్డకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారాన్ని అందించాలన్నారు. ఆరు నిండిన బిడ్డకు 2.500 గ్రాముల బాలామృతం 16 గుడ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి ఆయా పద్మ, తల్లులు తదితరులున్నారు.

## చౌటుప్పల్ గురుకులంలో ఘనంగా ఉద్యోగ విరమణ వేడుకలు

*చౌటుప్పల్, జూన్ 28 ప్రభాతవార్త*



చౌటుప్పల్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలల్లో రికార్డు అసిస్టెంట్‌గా పని చేసిన తిరుపతయ్య, సబార్డినేట్‌గా పనిచేసిన వెంకయ్య, షేక్ మస్తాన్‌లు ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా శుక్రవారం పాఠశాలలో పదవీ విరమణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర భ్ంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. వారు పాఠశాలకు గత కొన్నేళ్లుగా చేసిన సేవలను కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరోజమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చింతల సాయిలు, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమీనాబాద్ గ్రామవాసికి డాక్టరేట్ ప్రధానం

### -హర్షం వ్యక్తం చేస్తున్న అనంతగిరి మండల వాసులు



**అనంతగిరి ప్రభాతవార్త:** మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావుకు ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారిచే గౌరవ డాక్టరేట్ నేడు బహుకరించనుంది. కోటేశ్వరరావు సోషల్ సర్వీసెస్‌లో చేసిన విశేష సేవలకు గాను యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, అనంతగిరి మండల వాసులు కోటేశ్వరరావును అభినందించారు.

## ప్రభుత్వ అస్పత్రిలో రక్తదానం

*నాగార్జునసాగర్, జూన్ 28, ప్రభాతవార్త:*



నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ఏరియా కమలానెహ్రూ అస్పత్రిలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అస్పత్రి చీఫ్ మెడికల్ అఫీసర్ డాక్టర్ భానుప్రసాద్ మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో మొత్తం 24 మంది పాల్గొని రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ రక్తం కొరత వలన అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అటువంటి వారందరికి రక్తదాతలు ఇచ్చే రక్తం సంజీవని అని పేర్కొన్నారు. అత్యవసర స్థితిలో ఉన్న రోగికి రక్తం అవసరం ఉంటుందని, రోడ్డు ప్రమాద సంఘటనలో గాయడి సకాలంలో రక్తం అందక చనిపోతున్నారని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నవ్య, మ్యాట్రిన్ పద్మావతి, బ్లడ్ స్టోరేజీ సిబ్బంది బ్లడ్ డోనేషన్ చేసిన చెరుకుపల్లి విజయ్, రవి, కిరణ్, తులసి, చందునాయక్, వీరబాబు, రాజు, సరిత, లీనప్రియా, మధునవనీత, దుర్గయ్య తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీ పైపులైన్ల మరమ్మతులు


*నాగార్జునసాగర్, జూన్ 28, ప్రభాతవార్త:*



నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీ 7, 8వ వార్డుల్లో డ్రైనేజీ పైపులైన్ పగిలిపోవడంతో గత కొన్ని రోజులుగా కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం పైలాన్ కాలనీ 7, 8వ వార్డుల్లో వార్డు కౌన్సిలర్ తిరుమలకొండ మోహన్‌రావు, మున్సిపల్ కార్మికుల సహాయంతో పగిలిపోయిన పైపులైన్ల స్థానంలో కొత్త పైపులు బిగించి పైపులైన్లకు మరమ్మతులు పూర్తి చేయించి డ్రైనేజీ పైప్ లైన్ సరఫరాను పునరుద్ధరించినట్లు చైర్‌పర్సన్ తెలిపారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ నందికొండ ప్రజలు తమ వార్డుల్లో ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుక రావాలని, సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని అమె పేర్కొన్నారు.

## ఎస్.లింగోటం పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం నూతన కార్యవర్గం

*చౌటుప్పల్, జూన్ 28 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం గ్రామ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం ఎన్నికలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలసంఘం నూతన చైర్మన్‌గా ఆకుల పద్మ, సభ్యులుగా గోరుకంటి దుర్గమ్మ, పల్చం పద్మమ్మ, బాతరాజు అండాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా నూతన పాలకవర్గ సభ్యులను గ్రామస్తులు, రైతులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ మాధవరెడ్డి, ఉప్పు క్రిష్ణ, బాతరాజు యాదగిరి తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో సెంట్రింగ్ మేస్త్రీ మృతి

*నేరేడుచర్ల జూన్ 28 ప్రభాతవార్త*





నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి చెరువు సమీపంలోని మూలమలుపు వద్ద కోదాడ- మిర్యాలగూడ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన సెంట్రింగ్ మేస్త్రి ఎస్.కె.యూసుఫ్ (55) అక్కడికక క్కడే మృతి చెందినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని రాజీవ్‌నగర్‌కు చెందిన ఎస్‌కె.యూసుఫ్ సెంట్రింగ్ పని నిమిత్తం మిర్యాలగూడకు వెళుతుండగా చిల్లేపల్లి చెరువు సమీపంలో కడప నుండి జగ్గయ్యపేట వైపు కెమికల్ స్ లోడ్‌తో వస్తున్న డిసిఎం వా ్యన్ డ్రైవర్ భాషబోయిన సిద్ధరామలు అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడంతో బైక్‌పై ఉన ్న యూసుఫ్ అక క్కడికక క్కడే మృతి చెందాడు. మృతుడి భార్య సంవత్సరం క్రితం మరణించగా వివాహమైన ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నారు. మృతదేహాన్ని హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి మృతుని కుమారుడు ఎస్‌కె.యూనస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కోతుల దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు

*మఠంపల్లి జూన్ 28 ప్రభాతవార్త*



మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో కోతుల దాడిలో వ్యక్తికి తీవ్ర గాయలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నాయుడు వెంకటేశ్వర్లు ఇంటి ఆరుబయట పనులు చేసుకుంటున్న సమయంలో ఒక్కసారిగా 40 కోతులు అత నిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. చుట్టు పక ్కల ఉన్నవారు కర్రలతో వెంటపడటంతో అక్కడ నుంచి వెళ్లిపోయాయి. గాయపడిన వెంకటేశ్వర్లును వెంటనేప్రథమ చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ కోతుల బెడదతో గ్రామంలో అనేక ఇబ్బందులు పడుతున్నామని, వ్యవసాయ పొ లాల్లో, ఇండ్లలో పంటలను నాశనం చేస్తున్నాయని, పలుమార్లు అధికారులకు విన్నవించినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా అధికారులు వెంటనే స్ప ందించి కోతులను అడవులకు తరలించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 28:*

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని అనుముల మండలం కొత్తపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న అన్నారు. శుక్రవారం అనుముల మండలం పంగవానికుంట తండా పాఠశాల ప్రధానోపాధ్యాయయులు నెమలి వెంకట్‌రెడ్డి డిండి మండలంలోని కామేపల్లి ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్‌గా పదోన్నతిపై వెళ్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మానకార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేసేది ఉపాధ్యాయులేనన్నారు. అనంతరం నెమలి వెంకట్ రెడ్డిని పూలమాలలు, శాలువాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఅర్‌టీయు టీఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు మందా సైదులురావు గౌతమ్, కుర్మారెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజ్యలక్ష్మి, ప్రశాంత్‌కుమార్, అస్మత్‌తారా, జ్యోతి, వాణి తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా మహా సుదర్శన నరసింహయాగం

కోదాడ ప్రభాతవార్త:

మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి రామాలయం లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో శుక్రవారం యాదాద్రి శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ లక్ష్మి నరసింహ చార్యులు ఆధ్వర్యంలో మహా సుదర్శన నరసింహ యాగాన్ని వైభవోపేతంగా హనుమాన్ పాద సేవకులు ఆలయ నిర్వాహకులు కందికొండ సాయిబాబా వేద పండితులు వంగిపురం పవన్ కుమార్ ఆచార్యులు ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మి నరసింహ చార్యులు సీతారామ హనుమ జీవిత చరిత్రలతో పాటు కూచిపూడిలో వెలిసినటువంటి నరసింహ స్వామి అద్భుత లీలలను వివరించారు. కూచిపూడి గ్రామంలోని పుణ్యక్షేత్రంలో ఆధ్యాత్మిక ధ్యానంతో భక్తులు కోరిన కోరికలు తీరుతాయని, అలాగే సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుందని అన్నారు.. ఈ మహా సుదర్శన నరసింహ యాగాన్ని తిలకించేందుకు భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కందికొండ సాయిబాబా గ్రామ



పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జెడ్పిటీసీ మందలపు కృష్ణకుమారి శేషు, బీజేపీ రాష్ట్ర నాయకురాలు నూనె సులోచన దంపతులు పాల్గొన్నారు.



# పెన్షనర్లు సామాజిక సేవలో ముందుండాలి

కోదాడ ప్రభాతవార్త:



విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతూ శేష జీవితాన్ని సంతోషంగా గడపాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతా రామయ్య, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, కమీషనర్ రమాదేవిలు అన్నారు. శుక్రవారం సంఘం కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జూన్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను సామూహికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రిటైర్ అయిన తర్వాత ఇంటి వద్ద ఒంటరిగా గడపకుండా ప్రతిరోజు సంఘ కార్యాలయానికి వచ్చి ఆట, పాటలతో సంతోషంగా గడపాలన్నారు. మానసిక ప్రశాంతత కోసం సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని వారు సూచించారు. అనంతరం జన్మదిన వేడుకలు జరుపుకునే వారిచే కేక్ కట్ చేయించి శాలువా, మెమొంటో, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, లక్ష్మి నర్సయ్య, బొల్లు రాంబాబు, వెంకటేశ్వరరావు, విద్యాసాగర్, నరసయ్య, భ్రమరాంబ, శోభ, రఘువర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కవి సమ్మేళన గోడ పత్రిక ఆవిష్కరణ

మునగాల ప్రభాతవార్త:

ఈనెల 30న జరగనున్న శతాధిక కవి సమ్మేళన గోడపత్రికను శుక్రవారం సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 30న డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం పర్యవేక్షణలో శ్రీ సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ సూర్యాపేటలో మన శ్రీశ్రీ కళా వేదిక సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరగనున్న 136వ శతాధిక కవి సమ్మేళన కార్యక్రమానికి రావలసిందిగా మునగాల మండల నర్సింహపురం గ్రామానికి చెందిన ప్రముఖ కవి, స్వచ్ఛంద సేవకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణని కలిసి ఆహ్వాన పత్రాన్ని ఆ గ్రామ కళ్యాణ మండపం దగ్గర



గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద అందజేయడంతో పాటు గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారి లక్ష్మయ్య, బొమ్మ శీను, అల్లి కనకారావు, అయినాల వాసు, బాలిన నాగేశ్వరరావు, చెరువుపల్లి గోపి, వీరబోయిన వినోద్, ఉమ్మి నాగరాజు, తోకల నాగు, శ్రీను, దాసోజు మణి తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంతాపం


నడిగూడెం,జూన్28, ప్రభాతవార్త :



రిటైర్డ్ ఉపాధ్యాయుడు షేక్ అబ్దుల్‌బఫూర్ మృతిచెందడంతో శుక్రవారం మండలం లోని కాగిత రామచంద్రాపురం గ్రామంలో ఆయన పార్థివదేహంపై విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంతాపం ప్రకటించారు. మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. 4 దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో అహర్నిషలు శ్రమించి ఎంతో మంది విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దారని అన్నారు. క్రమశిక్షణకు, చిత్తశుద్ధికి అబ్దుల్‌గఫూర్ నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ గౌరవ అధ్యక్షుడు బండారు నాగేశ్వరరావు, అధ్యక్షులు ఎం.డీ.ఖలీల్ అహ్మద్, కార్యదర్శి అంజయ్య, జిల్లా కౌన్సిలర్ బాలాజీ, నాయకులు అప్పారెడ్డి, విశ్వనాథం, రసూల్, రామయ్య, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై మంత్రికి వినతి

నడిగూడెం,జూన్28, ప్రభాతవార్త :




ప్రకృతి వ్యవసాయంలో భాగంగా పైలట్ ప్రాజెక్టు నిర్వహించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు శుక్రవారం నడిగూడెంకు చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త ములుగూరి గోపయ్య పోస్టు ద్వారా వినతిపత్రాన్ని పంపారు. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయంపై పైలట్ ప్రాజెక్టు నిర్వహించాలని లేఖలో పేర్కొన్నారు. రసాయన మందుల వాడకంతో భూసారం తగ్గుతుందని రసాయనాలతో పండిన పంటలను ఆహారంగా తీసుకోవడంతో ప్రాణాంతక జబ్బులు సోకుతున్నాయని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్టు చేపట్టి ప్రకృతి వ్యవసాయంపై రైతులను చైతన్యవంతం చేసే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. రోజు రోజుకు భూసారం తగ్గుతుందని దీంతో భవిష్యత్తులో మానవుల మనుగడ కరువయ్యే ప్రమాదం ఉందని లేఖలో పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్టు నిర్వహణకు రూ.165 కోట్ల బడ్జెట్ రూపకల్పన చేసి పంపాలని లేఖలో పేర్కొన్నారు.

# 86.63 శాతం ఉత్తీర్ణత

నడిగూడెం,జూన్28, ప్రభాతవార్త :

ఈ నెల 3 నుంచి 13 వరకు 10వ తరగతి అడ్వాన్డ్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించగా ... శుక్రవారం ఫలితాలను విడుదల చేశారు. జిల్లాలో రెండు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు. 259 మంది బాలురు పరీక్షలు రాయగా 220 మంది ఉత్తీర్ణులు అయినట్లు 84.94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ తెలిపారు. 145 మంది బాలికలు పరీక్షలు రాయగా .. 130 మంది ఉత్తీర్ణులై 89.66 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మొత్తంగా 404 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 350 మంది ఉత్తీర్ణులై 86.63 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. రీకౌంటింగ్ చేయించదలుచుకున్న విద్యార్థులు ఒక్కొక్క సబ్జెక్టుకు రూ.500 చెల్లించి చేయించుకోవచ్చునని అన్నారు. జూలై 08 లోపు ఫీజు చెల్లించాలన్నారు. రీవెరిఫికేషన్‌కు ఒక్కొక్క సబ్జెక్టుకు రూ.1000 చెల్లించాలన్నారు. ఈ నెల 08లోపు ఫీజు చెల్లించి అందుకు సంబంధించిన వివరాలను తెలుసుకోవచ్చునని అన్నారు. వివరాలకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించవచ్చునని అన్నారు.

# తాత్కాలిక అతిధి అధ్యాపకుల నియమకానికి దరఖాస్తులు

కోదాడ ప్రభాతవార్త:

స్థానిక కేఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను తాత్కాలిక ప్రాతిపదికపై అతిధి అధ్యాపకుల నియామకానికై అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నాగు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జువాలజీ విభాగంలో ఒక పోస్టుకు, కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఒక పోస్టుకు దరఖాస్తులను తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55 శాతం మార్కులు సాధించి, నెట్, స్లెట్, బోధనా అనుభవం కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు తీసుకోబడతాయన్నారు. అభ్యర్థులు జూలై 3వ తారీకులోగా కళాశాల కార్యాయలంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కళాశాల విద్యా కమిషనర్ నిబంధనలకు లోబడి నియామకాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

# గంజాయి స్వాధీనం

-ఇద్దరు యువకులు అరెస్ట్...

కోదాడ ప్రభాతవార్త:



శుక్రవారం స్థానిక ఎక్సైజ్ విభాగం ఆధ్వర్యంలో పట్టణ శివారులోని పలు ప్రాంతాలలో దాడులు నిర్వహించి తొమ్మిది వందల గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ శంకరయ్య తెలిపారు. అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న పట్టణానికి చెందిన కొత్తపల్లి గోపి, వేముల నవీన్‌లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేత

బీబీనగర్, జూన్ 28 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామానికి చెందిన బండారి పోచయ్య మృతి చెందగా, వారి కుటుంబానికి శుక్రవారం ఆ గ్రామ మాజీ సర్పంచు బొర్ర సంతోష రమేష్ సమకూర్చిన రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులను పరామర్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెంటేష్ తదితరులున్నారు.

# వ్యవసాయాన్ని పండుగ చేయాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం





దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

*డిండి, జూన్ 28,ప్రభాతవార్త*

వ్యవసాయాన్ని పండుగ చేయాలన్నదే కాంగ్రెస పార్టీ లక్ష్యమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. శుక్రవారం డిండి (గుండ్లపల్లి) మండలపరిధిలో ఉన్న డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుండి ఆయకట్ట ప్రాంతానికి అచ్చంపేట ఎమ్మెల్యే శ్రీ చిక్కుడు వంశీ కృష్ణ, ప్రాజెక్టు అధికారి ఇఇ శ్రీధర్‌రావుతో కలిసి నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీపై ఇప్పటికే కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మాట ఇస్తే మడమ తిప్పని నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జునఖర్గే, రేవంత్‌రెడ్డి అని, కాంగ్రెస్ మాట ఇస్తే అది శాసనం. ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. గతప్రభుత్వం 11డిసెంబర్ 2018 వరకు కటాఫ్ తేదీతో రుణమాఫీ చేసిందని, తమ ప్రభుత్వం 12డిసెంబర్ 2018 నుంచి 9డిసెంబర్ 2023 మధ్యకాలంలో రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ చేయాలని నిర్ణయించిందని బాలు నాయక్ పేర్కొన్నారు. రుణమాఫీకి దాదాపు రూ.31వేల కోట్లు అవసరమవుతోందని, అయినప్పటికీ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రుణమాఫీ చేయాలని నిర్ణయించిందని వివరించారు. రైతు భరోసాపై రకరకాల చర్చలు జరుగుతున్నాయని, రోడ్లు, కొండలు, గుట్టలకు, రియల్ ఎస్టేట్ భూములకు, ధనికులకు రైతు భరోసా ఇస్తున్నారని చర్చ జరుగుతోందని, అందుకే రైతు భరోసాను పారదర్శకంగా అందించేందుకు, నిజమైన రైతులకు భరోసాను అందించేందుకు ఉప ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించడం జరిగిందని బాలునాయక్ వివరించారు. జూలై 15లోగా కేబినెట్ సబ్ కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందిస్తుందని, ఈ నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టి అందరి సూచనలతో పారదర్శకంగా రైతు భరోసా అమలు చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్, జడ్పిటిసి మాధవరం దేవేంద్రరావు, ఎంపీపీ మాధవరం సునీత జనార్దన్ రావు, ఎంపీటీసీలు బుషిపాక వెంక టయ్య, ఏటి రాధిక కృష్ణ, మండల నాయకులు యాదగిరి రావు, దొంతినేని దామోదర్ రావు, పేరువాల జంగారెడ్డి, మల్రెడ్డి విష్ణు వర్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, తూం నాగార్జునరెడ్డి, చంద్రారెడ్డి మేకల కాశన్న, భాదమోని శ్రీనివాస్‌గౌడ్, కిన్నెర హరికృష్ణ, రామ్‌సింగ్, గడ్డమీది సాయి, మూడవత్ బీముడు, జరుపుల లక్ష్మి తిరుపతి, ఖాదర్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్‌దే

..ఎంపిపి నెమ్మాది భిక్షం

..గత 5 సంవత్సరాల కాలంలో మండలానికి 625 కోట్ల నిధులు కేటాయింపు

..రానున్న ప్రజా పాలకులు మండలాన్ని ఇంకా అభివృద్ధి చేయాలని ఆకాంక్ష

*పెన్‌పహాడ్,28జూన్,ప్రభాతవార్త:*

గడిచిన ఐదు సంవత్సరాలలో మండలంలోని వివిద అభివృద్ధి సంక్షేమ పథకాలకోసం 625 కోలన 95లక్షల నిధులు కేటాయించిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఎంపిపి నెమ్మాది భిక్షం ,జడ్పీటిసి మామిడి అనిత అంజయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తాను ఎంపిపిగా ఎన్నిక కాకముందు మండలంలో అనేక సమస్యలు ఉండేవని, వాటిని మాజి మంత్రి , స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో పరిష్కరించినట్లు తెలిపారు. కెజిబివి నూతన భవనం, వివిద గ్రామాల లింకురోడ్లు, గ్రామాల్లో గ్రామపంచాయతీ నూతన భవనాలు, సిసిరోడ్లు, కమ్యూనిటిహాల్, తదితర అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ ప్రభుత్వంలో రానున్న పాలకులు మండల అభివృద్ధికోసం ఇంకా అధిక నిధులు తీసుకువచ్చి మండలాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. గత ఐదు సంవత్సరాలుగా తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు




తెలిపారు. అంతకుముందు వివిద శాఖల అధికారురలు గత 3 నెలలుగా చేపట్టిన అభివద్ధి నివేదికలను సభలో చదివి వినిపించారు. అనంతరం ఆత్మీయ సమావేశం నిర్వహించి ఎంపిపి, ఎంపిటిసిలకు శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గార్లపాటి సింగారెడ్డి, ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు, మండల ప్రత్యేక అధికారి రాములు, ఎంపివో నరేష్, సూపరిండెంట్ బాణాల శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్‌లు నాతాల జానకి రాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, ఎంఈవో రవి, ఎవో కృష్ణసందీప్, పశువైద్యాధికారి కిరణ్, డాక్టర్ స్రవంతి, వివిద శాఖల ఏఈలు లింగయ్య రమేష్, శ్రీనివాస్, జనార్థన్, ఎపిఎం అజయ్, ఎపివో రవి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అనిఫా, వెంకటమ్మ, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డిండి పట్టాభూములపై ఎమ్మెల్యేకు వినతి

*డిండి, జూన్ 28,ప్రభాతవార్త*

భూముల విషయమై రైతులకు పట్టాలు వెంటనే ఇవ్వాలని డిండి ఎంపిటిసి ఎ.టి.రాధికాకృష్ణ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎంపిటిసి రాధిక కృష్ణ మాట్లాడుతూ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారికి జిల్లా కలెక్టర్ నల్గొండ. దేవరకొండ ఆర్డీఓ, మండల తహశీల్దార్ డిండి ద్వారా 50 సర్వే నంబర్లు పట్టా భూములుగా 12 సర్వే నంబర్లు ఇనాం భూములుగా 4 సర్వే నంబర్లు ప్రభుత్వ భూములు గా ధ్రువీకరణ చేసి నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. ఆ ఉతర్వులు వెంటనే అమలు చేసి రైతులకు పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో దేవరకొండ బిజెపి అసెంబ్లీ నియోకవర్గ కన్వీనర్ ఎ.టి.కృష్ణ, పట్టణ అధ్యక్షులు గాయాల రాఘవ, సాయిగౌడ్, సురేష్ అమృత్ తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ




# మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన కోనేటి

*కట్టంగూర్, జూన్ 28,ప్రభాతవార్త*



తెలంగాణా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును శుక్రవారం ఎర్రబల్లి ఫాంహౌస్‌లో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నర్సింహా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోనేటి నర్సింహను మాజీ సిఎం కెసిఆర్ శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా కోనేటి నర్సింహా మాట్లాడుతూ మాజీ సిఎం కెసిఆర్ తెలంగాణపాలిట దేవుడన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుంది

-మహిళా సమైక్య భవనానికి శంకుస్థాపన



*తుంగతుర్తి, జూన్ 28 ప్రభాతవార్త:*

తుంగతుర్తి మండలం తూర్పుగూడెం గ్రామంలో మహిళా సంఘాల భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత అని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో రాజకీయాల కతీతంగా ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు భాగసా ్వము లైనప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగేందర్‌రావు, స్థానిక ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, గ్రామశాఖ అధ్యక్షులు గుండగాని సుధాకర్ గౌడ్, ఓరుగంటి సత్యనారాయణ, చింతకుంట వెంకన్న , పెండెం రామ్మూర్తి, గుండగాని మహేందర్‌గౌడ్, దాయం ఝాన్సీ రెడ్డి, నల్లు రామచంద్రారెడ్డి, తాటికొండ సీతయ్య, రుద్ర రామచంద్రు, గునిగంటి యాదగిరి, గునిగంటి వెంకన్న, గుండగాని మదు, లింగంపల్లి లక్ష్మీనర్సు, గుండగాని క్రాంతి, గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్, ఎపీఎం నరసయ్యగౌడ , సీసీ యాదగిరి, నర్మద, గ్రామ సంఘం కార్యదర్శి జమున, గ్రామ సంఘం వీఓఏ గుండగాని శ్రీనివాస్, గ్రామ సంఘం మాజీ కార్యదర్శి ఆకుల రజిత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# చచ్చిన కోళ్లను తిన్న కుక్కలు మనుషులపై దాడి

## వార్త కథనానికి స్పందించిన జిల్లా




చచ్చిన కోళ్లను తిన్న కుక్కలు మనుషులపై దాడి

..వికాస్ హర్వేచర్ కోళ్ల ఫాం యాజమాన్యంపై ఫైర్

...ఇటువంటి ఘటనలు పునరావృతం అయితే చర్యలు తప్పవు

...డిఎల్పీవో మోహన్‌రావు

**చింతపల్లి,28జూన్,(ప్రభాతవార్త):**

చింతపల్లి మండలం గడియ గౌరారం గ్రామ పరిధి బోరబండ వద్ద గల వికాస్ హర్వేచర్ కోళ్ల ఫాం యాజమాని తన ఫామ్‌లో చనిపోయిన కోళ్లను నిర్లక్ష్యంగా పంటపోలాల్లో వేయడంతో వాటిని తిన్న కుక్కలు రైతులపై,గ్రామ ప్రజలపై దాడి చేస్తున్నాయని శుక్రవారం వార్త శీర్షికలో ప్రచురితమైన "చచ్చిన కోళ్లను తిన్న కుక్కలు మనుషులపై దాడి" అనే కథనానికి స్పందించిన డిఎల్పీవో మోహన్‌రావు శుక్రవారం వికాస్ హర్వేచర్ కోళ్ల ఫాంను సందర్శించి చనిపోయిన కోళ్లను నిర్లక్ష్యంగా పడేయవద్దని,ఫారం పరిధిలో గంత తీసి ఎప్పటికప్పుడు కాల్చడంగాని, పూడ్చడం గాని చేయాలన్నారు.కోళ్ల వ్యర్థాలను ఎక్కడికక్కడ వేయడంతో యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారానికి ఒకరోజు శానిటైజ్ చేసి 15 రోజులకు ఒకసారి గ్రామ పంచాయతీ సెక్రటరీ విజిట్ చేసి రిపోర్టు పంపాలని ఆదేశించారు. 4 ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్‌లో ఎటువంటి పర్మిషన్స్ లేకుండాఆద 4 షెడ్‌ల నిర్మాణం చేస్తుండగా, అక్రమ నిర్మాణాన్ని ఆపివేశారు. గ్రామ ప్రజల సమక్షంలో గ్రామ పంచాయతీ తీర్మానంతో గ్రామ సభ ఏర్పాటు చేసుకోవాలని కోళ్లఫారమ్ యజమానికి తెలిపారు. వార్త కథనానికి స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు కోళ్లఫాం యాజమాన్యాన్ని హెచ్చరించి చర్యలు తీసుకోవడంపట్ల గడియ గౌరారం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుజాత, ఎంపివో ప్రవీణ్,శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి సురేష్, ,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు ధరఖాస్తుల ఆహ్వానం

**చండూరు,28జూన్,(ప్రభాతవార్త):**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల చండూరులో ఈ విద్యా సంవత్సరం ఖాళీగా ఉన్న కంప్యూటర్స్ బోధించడానికి అతిథి అధ్యాపక పోస్టుకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబందింత పిజి సబ్జెక్టులో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం ఉత్తీర్ణత, సెట్,నీట్,పిహెచ్‌డి కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని, డిగ్రీ కళాశాలలో బోధన అనుభవానికి అదనపు అర్హతగా గుర్తించబడుతుందని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు జులై 2వ తేదీ సాయంత్రం 4:30లోగా కళాశాల కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని,జులై 3న ఉదయం 10:30కి నాగార్జున ప్రభుత్వ కళాశాల నల్లగొండలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని తెలిపారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగవంతం చేయాలి

...డిఈవో భిక్షపతి





**చింతపల్లి,28జూన్,ప్రభాతవార్త:** అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగవంతం చేయాలని జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలో డిఈవో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, నాణ్యమై భోజనం అందించాలని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగవంతంగా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. వారి వెంట పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం ఆర్ లక్ష్మి, ప్రధానో పాద్యాయులు పి.లక్ష్మి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# అధికారులు గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధవహించాలి

**చండూరురూరల్,28జూన్,(ప్రభాతవార్త):**

స్పెషల్ అధికారులు,కార్యదర్శులు గ్రామాలలోని సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపిపి అవ్వారి గీత శ్రీనివాస్,జడ్పీటిసి కర్నాటి వెంకటేశంలు అన్నారు.వీరి పదవి కాల పరిమితికి గాను శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన చివరి జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.వర్షాకాలం మొదలైనందున జిపిలోల ఎక్కడా కూడా అంటువ్యాధులు,జ్వరాలు ప్రభలకుండా వైద్యాధికారులతోపాటు గ్రామ మండల స్థాయి అధికారులు కలిసి పని చేస్తూ నివారణకు కృషి చేయాలని సూచించారు.గ్రామాలలో ప్రాథమిక ఉన్నత పాఠశాల,హైస్కూల్ ఆవరణను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రత్యేక అధికారులదేే అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని,వాటినినివారించాలిన సభ దృష్టికి ఎంపిటిసిలు తీసుకువచ్చారు. బోడంగిపర్తి పరిధిలో మిషన్ భగీరథ నీళ్ల రావడంలేదని ఎంపిటిసిలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎంపిటిసిలు, జెడ్పీటిసిల పదవికాలం ముగుస్తున్నప్పటికీ ప్రజల్లో కలిసిమెలిసి ఉండాలని అన్నారు.శాఖలవారిగా క్షణ్ణంగా సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎంపిపి, ఎంపిటిసిలను సన్మానించారు. అధికారులు ప్రజాప్రతినిధులకు సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి కర్నాటి వెంకటేశం, ఎంపిడిఓ అనురాధ, తహసీల్దార్ దశరథ, డిప్యూటి తహసీల్దార్ నిర్మాలాదేవి, ఎంపిడిఓ కార్యాలయ సూపరిండెంట్ మనోహర్,పంచాయతీ రాజ్ ఏఈ రమేష్, ఎంపిటిసిలు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఎరువులను ఎమ్మార్పి ధరకే విక్రయించాలి

..వ్యవసాయ సంచాలకులు శ్రీలక్ష్మి

**చింతపల్లి,28జూన్,(ప్రభాతవార్త):**



ఎరువుల దుకాణాల విక్రయదారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ సంచాలకులు శ్రీలక్ష్మి అన్నారు. చింతపల్లి మండల మాల్‌లో వ్యవసాయ అధికారి పి.శ్రావణ కుమారి ఆధ్వర్యంలో మండల ఎరువుల దుకాణా డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశానికి శుక్రవారం దేవరకొండ ఏడిఏ శ్రీలక్ష్మి హాజరై మాట్లాడారు. రైతులకు ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచాలని అలాగే పురుగుల మందులను, ఎరువులను ఎమ్మార్పి ధరలకే విక్రయించాలని ఎమ్మార్పికి మించి అధిక ధరలకు విక్రయిస్తే దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని , దుకాణాలను సైతం సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎరువుల అమ్మకం వివరాలను రికార్డుల్లో ప్రతి రోజు పొందుపరచాలని సూచించారు.రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వానాకాలం వేసిన పంటల వివరాలను సర్వే నెంబర్లవారిగా వ్యవసాయ విస్తరణ అధికారుల వదనద నమోదు చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మధు, శ్రీతల,డీలర్లు యాదయ్య, వాసా శ్రీను, వెంకటయ్య, ప్రసాద్, శ్రీశైలం, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ ప్రజాసేన అధ్యక్షులుగా మల్లెబోయిన శ్రీకాంత్

**కట్టంగూర్, జూన్ 28,(ప్రభాతవార్త)**



సూపర్‌స్టార్ క్రిష్ణ,మహేష్ ప్రజాసేన కట్టంగూర్ మండలశాఖ అధ్యక్షులుగా మండలంలోని ముత్యాలమ్మ గూడెంనకు చెందిన మల్లెబోయిన శ్రీకాంత్ ముదిరాజ్‌ను నియమిస్తూ సూపర్‌స్టార్ కృష్ణ మహేష్ ప్రజాసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు గండూరి నర్సింహముదిరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు .ఈమేరకు మల్లెబోయిన శ్రీకాంత్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లెబోయిన శ్రీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ తాము సూపర్ స్టార్ కృష్ణమహేష్ ప్రజాసేన తరపున పలు సాంఘిక,సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈసందర్భంగా తన నియామకానికి సహకరించిన గండూరి నర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సూపర్‌స్టార్ కృష్ణ,మహేష్‌బాబు అభిమానులు శ్రీకాంత్‌ను ఘనంగా సన్మానించి అభినందించారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**చందుర్తి, (ప్రభాతవార్త).**

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శ్రీ పద్మావతి గోదా దేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణాన్ని శుక్రవారం వేద మంత్రోచ్ఛరణల నడుమ వైభవంగా నిర్వహించారు. ఆలయ శాశ్వత చైర్మన్, విశాఖ ఇండస్ట్రీస్ సిఈవో జెపి రావు దంపతులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. పద్మావతి గోదా దేవి సహిత శ్రీ వెంకటేశ్వర కల్యాణ మహోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. తదనంతరం హారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాల కార్యక్రమాలు నిర్వహించారు.

# రైతు పాస్‌బుక్‌కు రేషన్ కార్డును జత చేయొద్దు

నార్కట్‌పల్లి, జూన్ 28 (ప్రభాతవార్త)

రైతుల వ్యవసాయ భూమి పాస్ బుక్కులకు రేషన్ కార్డులను జత చేయ కుండా రైతురుణమాఫీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయ్యన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్ర వారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులను అసలు జారీ చేయనేలేదు, మరి అటువంటి సమయంలో రేషన్ కార్డులు లేని రైతులకు రుణమాఫీ ఫలితాలు అందవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రుణాలు పొందిన రైతులకు ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు పెట్టుబడి సహాయం కొరకు జూన్ నెలలోనే రుణాలు తసుకుంటారని తెలిసిన ప్రభుత్వం జూన్ నెలను తీసేసి డిసెంబర్ నుండి కటాఫ్ పెడితే రైతులు చాలా ఇబ్బందులకు ఉరవుతున్నారని అన్నారు. ఈ నెల 30వ తేదీన చిట్యాలలో సామ లక్ష్మీపాపిరెడ్డి గార్డెన్లో నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, వీటికి ఎంపిక కాబడిన మండల



కార్యదర్శులు, కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు విధిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, దండు రవి, ఆమనగంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వినతి

రామన్నపేట, జూన్28 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100పడకలుగా మార్చి ఏరియా ఆసుపత్రిగా మార్పు చేయాలని కోరుతూ శుక్రవారం తెలుగు యువత మండల అధ్యక్షులు మీర్జా ఫజల్‌బేగ్ ఆధ్వర్యంలో హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వీరన్నకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫజల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నూతన భవనం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి చేయకపోవడంతో ప్రజల ఆగ్రహాన్ని చవిచూసినట్లు, కేవలం ఏరియా ఆసుపత్రిగా ప్రకటించి అందుకు అనుగుణంగా మార్పులు చేయకపోవడంతో అత్యంత దయనీయంగా ఆసుపత్రి పరిస్థితి తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. పురాతన భవనంలో కొనసాగుతున్న ఆసుపత్రి ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితిలో రోగులు బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారని ఇప్పటికైనా ఎలాంటి ప్రమాదాలు జరుగకముందే నూతన ఆసుపత్రి భవనం నిర్మించి అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసి 100పడకల ఆసుపత్రిగా మార్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నకిరెకంటి గణేష్, పున్న వెంకటేశం, ఉప్పల ప్రభాకర్, పోచబోయిన మల్లేశం, గంజి వీరయ్య, నీలం నరేష్, కుర్మ మహేందర్ పాల్గొన్నారు.

## చోరీకి పాల్పడిన యువకుల రిమాండ్

చిట్యాల రూరల్, జూన్ 28, (ప్రభాతవార్త):

ఓ వృద్ధురాలి మెడలోని బంగారు పుస్తెలతాడును లాక్కెళ్ళిన ఇద్దరు యువకులను శుక్రవారం రిమాండ్ చేసినట్లు, మరో ఇద్దరు యువకులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 24వ తేదీన చిట్యాల మండలంలోని పిశాటిగూడెంకు చెందిన పిశాటి సుగుణమ్మ ఇంటి వద్దకు నలుగురు యువకులు రెండు బైక్‌లపై వచ్చారు. త్రాగేందుకు మంచినీరు కావాలంటూ ఆమెను అడిగి ఆమెతో పాటు ఇద్దరు యువకులు ఆమె వెంట ఇంట్లోకి వెళ్ళారు. అనంతరం ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్కొని బైక్‌లపై పరారయ్యారు. దీంతో బాధితురాలు చిట్యాల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. జరిగిన చోరీని ఛాలెంజింగ్‌గా తీసుకున్న ఎస్ఐ డి.సైదాబాబు టెక్నాలజీ సహకారంతో పుస్తెలతాడును ఎత్తుకెళ్ళిన చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సంపంగి కళ్యాణ్‌తో పాటు మరో మైనర్ బాలుడిని శుక్రవారం పట్టుబడి చేసి రిమాండ్ చేశారు. కాగా అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. యువకులు ఎత్తుకెళ్ళిన బంగారు పుస్తెలతాడును రికవరి చేసి బాధితురాలికి అందజేసినట్లు పేర్కొన్నారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు యువకులను సైతం త్వరలో పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## మాతృశాఖలోకి తిరిగితీసుకోండి


నార్కట్‌పల్లి, జూన్ 28 (ప్రభాతవార్త)



గత ప్రభుత్వం రెవెన్యూ శాఖలో వీఆర్ఏలుగా పని చేస్తున్న వారిని రెగ్యులరైజేషన్ చేస్తూ సీనియార్టీ సర్వీసును పరిగణలోకి తీసుకోకుండా మున్సిపల్ డిపార్ట్‌మెంట్‌లో వార్డ్ ఆఫీసర్లుగా తమను మార్చారని, రెవెన్యూపై పూర్తి అనుభవం ఉండి అవసరమైన విద్యార్హత కలిగి ఉన్న తమను తిరిగి తిరిగి తమ మాతృశాఖలోకి తీసుకోవాలని కోరుతూ వివిధ మున్సిపాలిటీల్లో పని చేస్తున్న వార్డు ఆఫీసర్లు శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జనార్ధన్, లింగస్వామి, వెంకన్న, కల్పన, యాదగిరి, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలి

రామన్నపేట, జూన్28 (ప్రభాతవార్త)



జూలై 1నుండి అమలయ్యే కొత్త క్రిమినల్ మేజర్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డి మజీద్, ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదుట న్యాయవాదులు శుక్రవారం ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ ఆర్టికల్ 21ద్వారా రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కొత్త చట్టాలతో కోల్పోవలసి వస్తుందన్నారు. న్యాయ వ్యవస్థపై ప్రతికూల ప్రభావాలు చూపు తున్న ఈ చట్టాలను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ జగతయ్య, గాలి లింగయ్య, నకిరెకంటి మొగులయ్య, యాదాసు యాదయ్య, దినేష్ కుమార్, సుక్క శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు

## నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి

నార్కట్‌పల్లి, జూన్ 28 (ప్రభాతవార్త)



నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి పూర్తి కృషి చేస్తామని అమ్మన బోలు గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు భరత్ గౌడ్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తెలిపారు. ప్రజా సంక్షేమం కొరకు ఆయన అమలు చేసిన పథకాలు ఎన్నటికీ మరువలేనివని ఆయన వివరించారు. శుక్రవారం ఆయన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎర్రవెల్లిలోని ఆయన ఫారం హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.

## ఆర్థిక ఎదుగుదలతోనే ఆత్మవిశ్వాసం

నార్కట్‌పల్లి, జూన్ 28 (ప్రభాతవార్త)



ఎవరిమీదా ఆధారపడకుండా తమ స్వయం కృషితో ఆర్థికంగా ఎదిగినవారే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలరని, అందుకు స్వయంఉపాధితో ఆర్థిక అభివృద్ధిని సాధించాలని మండల మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని చింతల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ ఫ్యామిలీ రెస్టారెంటును ఆయన ప్రారంభించి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఆయన వెంట జెరిపోతుల భరత్, మట్టపల్లి నాగరాజు , రెస్టారెంట్ నిర్వాహకులు, పలువురు నాయకులు, పట్టణ ప్రముఖులు ఉన్నారు.

## నిత్యావసర సరుకులు అందజేత

**చిట్యాల, జూన్ 28, ప్రభాతవార్త:** చిట్యాల మున్సిపాలిటీ 9వ వార్డులోని ఎస్‌కె లాల్‌బి పక్షవాతంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న శ్రీ సత్య సాయి సేవా సంఘం స్థానిక బాధ్యులు నిత్యా వసర సరుకులు అంద జేశారు. దాతల సహ కారంతో రూ.7200 జమ చేసి మందులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, ట్రస్ట్ వారు మేడిశెట్టి రూప్సీ, చందా నాగలక్ష్మి, మేడిశెట్టి అంజయ్య, చందా వెంకటేశ్వర్లు, బెల్లి నరేష్ వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.



## లచ్చయ్యకు నివాళులు అర్పించిన మాజీ జడ్‌పిటిసి

నార్కట్‌పల్లి, జూన్ 28 (ప్రభాతవార్త)

మండలంలోని గోపలాయిపల్లి గ్రామానికి చెందిన కల్లపల్లి లచ్చయ్య అకాల మరణం చెందారు. మండల మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జెరిపోతుల భరత్, దార యాదయ్య, మట్టపల్లి నాగరాజు, శంకర్, బెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సాపురం పాల సొసైటీ చైర్మన్ పదవి బీజేపీ కైవసం

**రాజాపేట, ప్రభాతవార్త:** రాజాపేట మండలం నర్సాపురం గ్రామం పాల సంఘం సొసైటీ చైర్మన్‌గా రామిరెడ్డి(బీజేపీ)ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన డైరెక్టర్లుగా ఎమ్మ శ్రీను, గద్ద శేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని పలువురు అభినందించి సత్కరించారు.



## సూపర్‌మార్కెట్‌లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు



చౌటుప్పల్, జూన్ 28 ప్రభాతవార్త

నిత్యం ప్రజలు ఉపయోగించే తిను పదార్థాల ప్యాకింగ్‌పై ఫుడ్ సేఫ్టీ అథారిటీ ద్వారా ఆమోదించిన పదార్థాలను మాత్రమే విక్రయించాలని జిల్లా ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డా॥ఎం.సుమన్ కల్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతిలు అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణంలోని పలు సూపర్‌మార్కెట్స్‌తో పాటు భూదాన్‌పోచంపల్లి లోని పలు సూపర్ మార్కెట్స్‌లో వారు ఆకస్మికంగా తనిఖీ చేసి ప్యాకింగ్‌పై గల తయారీ, ముగింపు గడువు తేదీలను, నాణ్యతను పరిశీలించారు. ప్రతి తిను బండారాలపై ఫుడ్ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారి ఆమోదంతో తయారు చేసిన వాటిని మాత్రమే విక్రయించాలని, విధిగా తయారీ తేదీ, ముగింపు తేదీలను చూసుకుంటూ విక్రయాలు చేపట్టాలన్నారు. ఎలాంటి అనుమతులు లేని వాటిని విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సేకరించిన ఆహార శాంపిల్స్‌ను టెస్టింగ్ కోసం హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపించారు. కల్తీలుగా తేలితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు. అదే విధంగా తినదగ్గ వాహార పదార్థాదాల వ్యాపారస్తులు, పాలు, కిరాణం, బేకరీలు, స్వీట్, బియ్యం, మాంసం, చేపలు, కూరగాయలు విక్రయించే వ్యాపారులు విధిగా ఫుడ్ లైసెన్సులు తీసుకోవాలని అవగాహన కల్పించారు.

## సహకార సంఘంలో జమ, ఖర్చులపై సమావేశం



చౌటుప్పల్, జూన్ 28 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే లక్ష్యంగా తాను నిరంతరం పాటుపడుతున్నామని చౌటుప్పల్ వ్యవసాయ సహకార సంఘం చైర్మన చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. స్థానిక సహకార సంఘంలో శుక్రవారం సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జమ, ఖర్చులు, వరి ధాన్యం కొనుగోళ్లు, సంఘం ఎరువుల వ్యాపారం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో సిఇఓ ఎరుకల రమేష్, డైరెక్టర్లు దుబ్బాక శశిధర్‌రెడ్డి, గుండెబోయిన రూపమ్మ, పబ్బతి వెంకటేశం, దొడ్డి శ్రీశైలం, పానుగోతు సూర, గుడ్డేటి బాలరాజు తదితరులున్నారు.

## ఆక్రమణకు గురవుతున్న పంచాయతీ స్థలాలు

### చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో సర్వే నెంబర్ 32లో గల 484 గజాల భూమి ఆక్రమణకు గురైనట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వం జీవో రావడంతో చందుపట్ల గ్రామంలో ప్రభుత్వ భూమి లేకపోవడంతో అధికారుల సహకారంతో గ్రామపంచాయతీ నుండి భూమి కొనుగోలు చేసి ప్లాట్లుగా మార్చి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టించి పట్టాలు ఇచ్చారు. ఇప్పగా మిగిలిన 484 గజాల భూమి అలాగే ఉండగా.. కాలక్రమేనా భూముల రేట్లు పెరగడంతో ఆక్రమణదారులు కన్నేసి కబ్జా చేశారు. కబ్జాకు గురైన భూమి పక్కనే గౌడ సంఘానికి సంబంధించిన భూమి ఉండడంతో అది గమనించిన గ్రామ ప్రథమ పౌరుడు గ్రామపంచాయతీ నుండి గౌడ సంఘం నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. గౌడ సంఘం సభ్యులు వెంటనే అప్పుడున్న ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కార్యాలయ నిర్మాణానికి శిలాఫలకం వేశారు. ఇదే అదునుగా భావించిన గౌడ సంఘం సభ్యులు గ్రామపంచాయతీ స్థలం ఆక్రమించిన విషయాన్ని గమనించి కంచెను తొలగించారు. ఈ విషయంపై ఇరు వర్గాలు పోలీస్



స్టేషన్ వరకు వెళ్లినట్లు సమాచారం. ఇన్ని జరుగుతున్న చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో గ్రామస్తులు అధికారులపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సదరు గ్రామపంచాయతీ సెక్రటరీ వివరణ కోరగా.. గ్రామపంచాయతీ స్థలం ఆక్రమణకు గురైన విషయం తెలిసిందని, జిల్లా అధికారులకు తెలియజేశామని, త్వరలోనే చర్యలు చేపట్టి ఆక్రమణకు గురైన స్థలాన్ని గ్రామపంచాయతీ అధీనంలోకి తీసుకుంటామని తెలిపారు.

## నగరాలకు ధీటుగా చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధి

### మున్సిపల్ చైర్మన్ రాజు



చౌటుప్పల్, జూన్ 28 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారాలతో నగరాలకు ధీటుగా ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దనున్నట్లు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక బంగారిగడ్డ ప్రాంతంలో పట్టణ ప్రజలకు సౌలభ్యంగా ఉండే విధంగా కాలనీను సూచిస్తూ చెర్వుబావి వద్ద ఏర్పాటు చేసిన బోర్డులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాల్లో ఉన్న మాదిరిగా గూగుల్ ద్వారా కాలనీల్లోని గమ్యాన్ని చేరుకునేలా బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని వార్డుల్లో సైతం త్వరలో సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర నాయక్, ఎఇ వెనిల్‌కుమార్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఆలె నాగరాజు, బొడిగె బాలక్రిష్ణ, మేనేజర్ లింగయ్య, బిల్ కలెక్టర్ రాజు, బుచ్చిరాములు, దా॥కాటం రాజు, నాయకులు ఎండి.ఎజాస్, చిలువేరు శ్రీశైలం, ఎండి.కలీల్, చెరుకు లింగస్వామి, వర్కాల రాము, రాకేష్‌రెడ్డి, వీరమల్ల యాదయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

## జిల్లాస్థాయి స్పోర్ట్స్ స్కూల్ క్రీడా పోటీలు ప్రారంభం



భువనగిరి ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల ప్రకారం నాలుగవ తరగతి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కొరకు మండల స్థాయిలో ఎంపికైన టువంటి విద్యార్థులకు జిల్లా స్థాయిలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ భువనగిరి జిల్లా స్థాయి ఎంపికలు నాలుగో తరగతి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు ఎంపిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి కే.ధనంజనేయులు ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ బాలకృష్ణ, పిఈటీ, పీడీలతో కలిసి ఈ యొక్క ఎంపికలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి ఎంపికైనటువంటి బాల బాలికలు సుమారు 120 మంది పాల్గొనడం జరిగింది. వీరికి వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో ఎంపికైనటువంటి బాలబాలికలను జూలై 10,11వ తేదీ జరిగే రాష్ట్రస్థాయి ఎంపికలకు పంపించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి కె.ధనంజనేయులు అన్నారు. అదేవిధంగా పీఈటీ నుండి పీడీగా పదోన్నతి పొందినటువంటి వ్యాయామ ఉపాధ్యాయులకు జిల్లా యువజన క్రీడల కార్యాలయం ద్వారా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి ధనంజనేయులు, ఎస్జీఎఫ్ సెక్రటరీ బాలకృష్ణ, పీడీలు, పీఈటీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులును అందుబాటులో ఉంచాలి

కోదాడ ప్రభాతవార్త:

పట్టణంలోని విత్తన, ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. లక్ష్మి గణపతి, రాజ్యలక్ష్మి సీడ్స్, చంద్రకళ సీడ్స్, తమ్మర సహకార సంఘంలో విత్తనాలను ఎరువులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలని, రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువకి అమ్మకూడదని సూచించారు. సీజన్ ప్రారంభం అయినందున రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. తమ్మరబండపాలెంలో రైతులు వేసిన జీలుగు పంటను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ అధికారులు పాలం రజినీ, ఏఈఓ ఆఫ్రిన్, సీఈఓ వెంకటేశ్వర్లు, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.



## ఆరు నెలలోనే కాంగ్రెస్ పార్టీ ప్రజలల్లో అవిశ్వాసం కోల్పోయింది

### జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దీపిక యుగంధర్‌రావు

తుంగతుర్తి, జూన్ 28 ప్రభాతవార్త:

తెలంగాణలో ఆరు నెలల కాలంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీటీసీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గడిచిన 10 సంవత్సరాల కాలంలో రైతుబంధు, రైతుబీమా,కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, కేసీఆర్ కిట్ వంటి ఎన్నో అద్భుతమైన పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నెరవేర్చని హామీలు ఇవ్వడంతో ప్రజలు మొగ్గుచూపి ఓటు వేశారు, ఓటు వేసి నేడు బాధపడుతున్నట్లు ఆవేదన వ్యక్తంచేశారు. రానున్న సంవత్సర కాలంలో మళ్ళీ తిరిగి టీఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధిలో కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలుపొందే విధంగా కృషి చేయాలని వారు కోరారు. జిల్లా పరంగా నియోజకవర్గం పరంగా మండల పరంగా నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. జీవితంలో పదవులు శాశ్వతం కాదని పదవులు లేకున్నా కూడా ప్రజలు వెంటే ఉంటానని అన్నారు. అనంతరం చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగంధర్ రావు, స్థానిక ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, మండగలంలోని ఎంపీటీసీలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్, చెరుకు సృజనా పరమేష్, కవిత, మంగి, తునికి సాయిలు, తునికి లక్ష్మమ్మ, గోపగాని శ్రీను, తడకమళ్ల రవికుమార్, శ్రీకాంత్, పరమేష్, జెలేందర్, గడ్డం సోమేష్, రాములు, మల్లేపాక చంటి తదితరులు పాల్గొన్నారు.



## రాయినిగూడెం గ్రామంలో పర్యటిస్తున్న డిపివో, ఎంపివో



గరిడేపల్లి జూన్ 28 ప్రభాతవార్త

త్వరలో ప్రారంభం కానున్న వనమహోత్సవం కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం గ్రామంలో ఆయన పర్యటించారు. మొక్కలు నాటడానికి గుంతలు తవ్వి రెండు మీటర్ల ఎత్తుగల మొక్కలు సిద్దంగా ఉంచుకోవాలని,విఐపి ప్లాంటేషన్‌కి స్థలాలు ఎంపిక చేసుకొని సిద్దంగా ఉండాలని సూచించారు. ఫ్రై డే, డ్రై డే కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి గ్రామంలోని ఇళ్లలోతిరిగి పరిసరాల పరిశుభ్రత, వర్షాల కారణంగా నిలిచిన నీరు తొలగించడం, పారిశుద్ధ్య కార్యక్రమాలు పర్యవేక్షించారు. అంటువ్యాధుల నివారణకు గ్రామ స్థాయి నుంచి అన్ని శాఖల వారు కలిసి యాక్షన్‌ప్లాన్ తయారు చేసుకోవాలని, ప్రతి గ్రామపంచాయితీలో బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్, ఇతర దోమల నివారణ మందులు నిల్వ ఉంచుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అందరు గ్రామపంచాయితీ కార్యదర్శులు ప్రతిరోజు ఉదయం 8 నుండి 9 గం.ల మధ్యలో డిఎస్ఆర్ పూర్తి చేసుకొని ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో మౌలానా, పంచాయితీ కార్యదర్శి సుధీర్, ఏఎన్ఎం, హెల్త్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, మరియు గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



మఠంపల్లి జూన్ 28 ప్రభాతవార్త

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మట్టి ట్రాక్టర్ల నిలిపివేత

### వార్త ఎఫెక్ట్...

### వీధుల నుంచి ట్రాక్టర్లు వెళ్లకుండా కంచె వేసి అడ్డుకున్న స్థానికులు

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 28 ప్రభాతవార్త

మట్టి ట్రాక్టర్ల వేగానికి కళ్లెం లేదా ..? అని శుక్రవారం ప్రచురించబడిన వార్తకు భారీ స్పందన లభించింది. మట్టి ట్రాక్టర్లను వీధుల వెంటనుంచి తిరగకుండా పట్టణంలోని 5వ వార్డుకు చెందిన స్థానిక కాలనీ వాసులు రోడ్ల వెంబడి కంచె వేసి అడ్డుకున్నారు. స్థానిక పోలీసులు సైతం మట్టి ట్రాక్టర్లను అడ్డుకొని నిలిపివేసినట్లు తెలిసింది. గత కొన్నిరోజులుగా ఇష్టం వచ్చినట్లుగా వేగంగా మట్టి ట్రాక్టర్లు నడుపుతుండటం పట్ల స్థానిక ప్రజలు, విద్యార్థులు పడుతున్న అవస్థలను వార్త కథనం ప్రచురించడంతో మట్టి ట్రాక్టర్ల వేగానికి అధికారులు బ్రేక్‌లు


మట్టి ట్రాక్టర్ల వేగానికి కళ్లెం లేదా ..?



వేయడంతో ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేశారు. పత్రిక కథనంతో అధికారుల్లో చలనం తీసుకొచ్చి వార్తకు స్థానిక ప్రజలు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ట్రాక్టర్లను లైసెన్స్‌లు లేని మైనర్ డ్రైవర్లు నడుపుతున్నారని సంబంధిత అధికారులు ఈ విషయంలో ప్రత్యేక నిఘా వేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని పాదయాత్ర

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ యాదగిరిగుట్ట నుండి కొమురవెల్లి వరకు యాదగిరిగుట్ట టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల ఓబీసీ చైర్మెన్ శిక అరవింద్ గౌడ్, టౌన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నల్లగొండ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిపై నెగ్గిన అవిశ్వాస తీర్మానం

### అవిశ్వాసంలో పాల్గొన 15 మంది డైరెక్టర్లు

### త్కాతాలిక అధ్యక్షునిగా ఎసిరెడ్డి దయాకర్ రెడ్డి

### ఫలితాన్ని ప్రభుత్వానికి సమర్పిస్తా డిసిఓ

### నూతన చైర్మన్‌గా కుంభం శ్రీనివాస్ రెడ్డి?

### రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తాం: డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ అర్బన్ ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా సహాకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీకి చెందిన గొంగిడి మహేందర్ రెడ్డిపై విశ్వాసం సడలిపోయింది. ఆయనపై అవిశ్వాస తీర్మానమే నెగ్గింది. నల్లగొండ డిసిసిబి చైర్మన్‌పై జూన్ 10వ తేదీన 14 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానాన్ని కలెక్టరేట్‌లోని జిల్లా సహాకార అధికారి కిరణ్ కుమార్‌కు అందజేసిన విషయం తెలిసిందే. ప్రస్తుత చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిపై కాంగ్రెస్‌కు మునుగోడు పిఎసిఎస్ చైర్మన్‌కు చెందిన డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో 14 మంది డైరెక్టర్లు తెలంగాణ సహకార చట్టం-1964, సెక్షన్ 34/ఏ ప్రకారం ఈ అవిశ్వాసపు నోటీసులు ఇచ్చారు.. కాగా 17 రోజుల కాలవ్యవధి తర్వాత డీసీవో కిరణ్ కుమార్ శుక్రవారం డిసిసిబిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో చైర్మన్‌పై మోపిన అభియోగ తీర్మానమే నెగ్గింది. బ్యాంకులో మొత్తం 19 మంది డైరెక్టర్లు ఉండగా 15 మంది డైరెక్టర్లు బల నిరూపణ సమావేశానికి హాజరయ్యారు. సహకార చట్టం నిబంధనల అవిశ్వాస తీర్మానం నెగ్గాలంటే పాలకవర్గ సభ్యుల్లో మూడింట రెండు వంతుల మంది సభ్యులు అవిశ్వాసానికి అనుకూలంగా ఓటేయాలి. ఈ ప్రకారంగా మొత్తం 19 మంది డైరెక్టర్లకు గాను 15 మంది అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేయడంతో చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. తదుపరి చైర్మన్ ఎన్నికకోసం మళ్లీ 15 రోజుల్లోపు గడువుతో నోటీసులిచ్చి, చైర్మన్ ఎన్నికను నిర్వహించాల్సి ఉంటుంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రధాన అనుచరుడు మనుగోడు పీఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాసన రెడ్డి ఇప్పటికే తమ మద్దతు ఉంటుందని ఆయనే డిసిసిబి నూతన చైర్మన్‌గా ఎన్నుకోనట్లు తెలుస్తుంది. నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఉపాధ్యక్షుడిగా ఉన్న ఏసిరెడ్డి దయాకర్ రెడ్డినే త్కాతాలిక డిసిసిబి చైర్మన్‌గా కొనసాగరన్నారు.

### హాజరుకాని చైర్మన్

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్‌గా ఉన్న గొంగిడి మహేందర్ రెడ్డిపై డిసిసిబంఇలో మొత్తం 19 మంది డైరెక్టర్లు ఉండగా అందులో 15 మంది మాత్రమే డీసీవో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక సమావేశానికి హాజరవ్వడం, వారందరూ అవిశ్వాస తీర్మాన నోటీసు ఇచ్చినవారే కావడం గమనార్హం. కాగా చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డితో పాటు మొరక ముగ్గురు డైరెక్టర్‌లు హాజరు కాకపోవడంతో వార్ వన్ సైడ్ అన్నట్లు అక్కడ పరిస్థితి మారింది. డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డితో పాటు డైరెక్టర్లు వేములూరి రంగాచారి, దొండపాటి అప్పిరెడ్డి, పల్లా ప్రవీణ్ రెడ్డి అవిశ్వాసానికి దూరంగా ఉన్నారు. విదేశాల్లో ఉన్న వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి ఓటింగ్‌లో పాల్గొని చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డికి వ్యతిరేకంగా ఓటు వేశారు.

### 17 రోజుల తర్వాత నేరుగా డిసిసిబికి

నలగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిపై అవిశ్వాసం మోపిన 15 మంది డైరెక్టర్లు నోటీసు ఇచ్చిన జూన్ 10వ తేదీ వెను వెంటనే మాయమయ్యారు. కాంగ్రెస్ అధినాయకత్వం వారిని హుటాహుటిన క్యాంపునకు తరలించింది. గడిచిన 17 రోజులపాటు వారు కేరళ రాష్ట్రంలోని వివిధ విహార ప్రాంతాల్లో చెక్కర్లు కొడుతూ గడిపారు. కాంగ్రెస్ పెద్దల ఆదేశానుసారం జిల్లా కీలక నాయకులు, 14 మంది డైరెక్టర్లతో కూడిన ఈ శిబిరానికి నాయకత్వం వహించారు. కాగా అవిశ్వాసంపై బలనిరూపణ సమావేశం ఏర్పాటు చేసిన శుక్రవారం ఉదయం 10 గంటలకు నేరుగా ప్రత్యేక బస్సులో 15 మంది సభ్యులు డిసిసిబి వద్దకు వచ్చి హాజరవ్వడం ఆసక్తిని కలిగించింది. ఇందులో ఏ ఒక్కరు జారిపోకుండా చూసుకునే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులకు అప్పగించినట్లు స్పష్టమవుతోంది. ఆ మేరకు వారి కనుసన్నల్లోనే 15 మంది డైరెక్టర్లు అవిశ్వాస ఓటింగ్‌లో పాల్గొనడం గమనార్హం.

### ఫలితాన్ని ప్రభుత్వానికి సమర్పిస్తాం: డీసీఓ

నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ 14 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మాన నోటీసు ఇచ్చిన నేపథ్యంలో 17 రోజుల గడువు అనంతరం శుక్రవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు సభ్యులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమై ఓటింగ్ నిర్వహించారు. సమావేశ తీర్మాన అంశాన్ని ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని వివరించారు.

### గొంగిడి మహేందర్ రెడ్డి ఒంటెద్దు పోకడలతోనే అవిశ్వాసం

### డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్‌గా గొంగిడి మహేందర్ రెడ్డి వ్యవహరిస్తున్న బ్యాంకు పరిధిలో చేసిన అభివృద్ధి శూన్యమని డైరెక్టర్లు కుంభం శ్రీనివాస్ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ ఎసిరెడ్డి దయాకర్ రెడ్డిలు ఆరోపించారు. అనేక పర్యాయాలు తాము మొర పెట్టుకున్నప్పటికీ ఆయన తీరు మారలేదని, అందుకే అవిశ్వాసాన్ని ప్రకటించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలిపారు. ఆయన చెబుతున్నట్లు ఇందులో ఎలాంటి రాజకీయ ఒత్తిడులు, ప్రమేయం లేనేలేవని స్పష్టం చచేశారు. రాజకీయాలకు అతీతంగానే తాము చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిపై అవిశ్వాసం తీర్మానం పెట్టినట్లు తెలిపారు. గొంగిడి మహేందర్ రెడ్డి ఒంటెద్దు పోకడలతోనే అవిశ్వాస తీర్మానం పెట్టినట్లు తెలిపారు. త్వరలో మీడియా ముందుకు మహేందర్ రెడ్డి చేసిన అవినీతి అక్రమాలను బయట పెడతానని కుంభం శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. 2017 సంవత్సరం నుండే డిసిసిబి లాభాల బాటలో పయనించిందని, అందులో గొంగిడి మహేందర్ రెడ్డి పాత్ర ఏమాత్రం లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జానారెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు సహకారంతో జిల్లా సహకార కేంద్ర బ్యాంకును అగ్రభాగాన నిలుపుతామని తెలిపారు. గత 18 రోజుల నుండి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తమను అనేక విధాలుగా అవిశ్వాస తీర్మానాని అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేశాడని తెలిపారు. నల్లగొండ జిల్లా సహకార కంఏద్ర బ్యాంక్ గద్దపైన కాంగ్రెస్ జెండాను ఎగురవేసినందుకు కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. డైరెక్టర్లు ఉద్యోగుల, సహాకారంతో బ్యాంకును అభివృద్ధి పరుస్తామన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చిందని తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు.

### పంతం నెగ్గించుకున్న కాంగ్రెస్

రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక నామినేటెడ్ పదవులను ఎంజాయ్ చేస్తున్న నేతలు ఒక్కొక్కరుగా పదవీచ్చితులు అవుతున్న పరిస్థితితో నల్లగొండలో బీఆర్ఎస్ గూడు చెదిరిపోతోంది. అలాగే డీసీఎంఎస్ చైర్మన్‌పై సైతం అనర్హత వేటు వేయగా నూతనంగా కేతపల్లికి చెందిన బోళ్ల వెంకటేశ్వర రెడ్డిని డిసిఎంఎస్ జిల్లా చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనేక మున్సిపాలిటీలలో మున్సిపల్ చైర్మన్లు కూడా బలనిరూపణలో ఓడిపోయి పదవిని కోల్పోతున్నారు. ఇలా వరుస పరిణామాల నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో గులాబీ పార్టీ చెల్లాచెదరు అవుతోంది. డిసిసిబి చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో, డిసిసిబి చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన కుంభం శ్రీనివాస్ రెడ్డి ఎన్నిక కానున్న నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై టాపాసులు కాల్చి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో నలగొండ, సూర్యాపేట డిసిసి అధ్యక్షులు కే.శంకర్ నాయక్, చెవిటి వెంకన్న గౌడ్, నలగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మల్ల మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శంకర్‌నాయక్‌పై తప్పుడు అరోపణలు చేయడం సరైంది కాదు

## మండల కాంగ్రెస్ నాయకులు

*మిర్యాలగూడ, జూన్ 28 ప్రభాతవార్త*

డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్‌పై తప్పుడు అరోపణలు చేస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం దామరచర్లలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నర్సింహ్మారెడ్డితో కలిసి అయన మాట్లాడుతూ ఇటీవల గణేష్‌పహాడ్‌లో జరిగిన వ్యక్తి గత ఘర్షణలను కాంగ్రెస్ పార్టీకి అపాదిస్తూ కొందరు శంకర్‌నాయక్‌పై బురదచల్లే ప్రయత్నం చేయడం సరైంది కాదన్నారు. కొందరు బిఆర్ఎస్ నాయకులు వ్యక్తిగత లాభాల కోసం అమాయకులను మద్యం మత్తుకు బానిసలుగా మార్చి, కాంగ్రెస్‌పార్టీ నాయకుల పై ఉసిగొలుపుతున్నారన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచులు మాలోతు జనార్ధన్, భాషానాయక్, లింగానాయక్, మండల



పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లం నాగరాజు, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిప్రసాద్‌నాయక్, నాయకులు కొమ్ము దాస్, శివకుమార్, కృష్ణనాయక్, బత్తుల శ్రీనివాస్, ఖాదర్, సద్దాం, పొదిల శ్రీను, శివ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించాలని వినతి

*మిర్యాలగూడ, జూన్ 28 ప్రభాతవార్త*

మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడవిదేవులపల్లి మండలంలో కస్తూర్భాగాంధీ పాఠశాల భవనాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేస్తూఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో శుక్రవారం ఆర్డీఓ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్‌అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సైదానాయక్‌లు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నప్పటికీ కస్తూర్భా గాంధీపాఠశాల విద్యార్థినిల సమస్యను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. అ పాఠశాలలో ఎస్సీ,ఎస్టీ, బిసి మైనార్టీ వర్గాలకు చెందిన 250మంది విద్యార్థినిలు ఉన్నప్పటికీ సొంత భవనం లేక విద్యార్థులు ఇరుకు గదుల్లో నివాసముంటున్నారన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని నూతన భవనాన్ని త్వరగా





ప్రారంభించాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో అందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శిసుమాన్, అనిల్, అజయ్, సిపాయి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ, జూన్ 28 ప్రభాతవార్త*



జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు గ్రామపంచాయతీలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ మండలం అవంతీపురంగ్రామపంచాయతీ కార్యదర్శి సోమిడి గాయత్రి తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రతి గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలోప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అందించే మంచి సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సమస్యలను గ్రామపంచాయతీస్థాయిలో దరఖాస్తులు ఇవ్వాలని, గ్రామస్థాయిలో పారిశుధ్యం, మరుగునీటి నిర్వహణ, మంచినీటిసరఫరా, నూతన కనెక్షన్ల, వీధిదీపాల సమస్య,ఇండ్ల నిర్మాణ అనుమతులు, రైతు భరోసా పథకం, రైతుభీమా తదితర సమస్యలు ఉంటే జులై 4న ప్రారంభమయ్యే ప్రజావాణిలో తమ సమస్యలు వినతుల ద్వారా తెలియజేయాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# తుర్కపల్లి గ్రామ పాల సంఘం చైర్మన్‌గా చంద్రం ఎన్నిక

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండల కేంద్రంలోని పాల సంఘం చైర్మన్ ముత్రాజ్పల్లి చంద్రమును ఏగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన డైరెక్టర్లుగా జావిలికపల్లి మల్లేష్, సోమోల సతీష్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ చంద్రం మాట్లాడుతూ.. పాల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# విజేతలకు బహుమతుల ప్రధానం

*త్రిపురారం,28జూన్,ప్రభాతవార్త:*



మండలంలోని కంపసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోగల కోమటిగూడెంలో నేతాజీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెటన టోర్నమెంటులో గెలుపొందిన విజేతలకు శుక్రవారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కో కన్వీనర్ కొండ బాస్కర్,కాంగ్రెస్ నాయకులు,నంద్యాల రంగారెడ్డిలు బహుమతులు ప్రధానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో స్నేహబంధాలు పెంపొందడంతోపాటు మానసిక ఉల్లాసానికి దోహదపడి వారిలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడతాయని అన్నారు.క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో వ్యవహరించి జయాపజయాలు సమానంగా స్వీకరించాలని అన్నారు వెనిగండ్ల జట్టుకు ప్రథమ బహుమతి రూ.20,016,ద్వితీయ, తృతీయ బహుమతులు ఆతిథ్య గ్రామం ,కోమటిగూడెం రూ.15,016, రూ.10,016,బాబాసాయిపేట చతుర్ధ బహుమతి రూ.7,016లతో పాటు షీల్డ్‌లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగరాజు, కోటయ్య,శ్రీకాంత్, శివ, శశి, మహేష్, మధు, రవి, చిన్న,తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదు సర్వేపై సమీక్ష చేసిన జేడీఏ శ్రవణ్ కుమార్

*పెద్దవూర, జూన్ 28 ప్రభాతవార్త:*

మండలంలోని తుంగతుర్తి గ్రామంలో క్షేత్రస్థాయిలో పి.శ్రవణ్ కుమార్ పంట నమోదు సర్వేని వెరిపై చేశారు. శుక్రవారం ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల డీలర్లకు సమావేశం నిర్వహించారు. దానిలో భాగంగా నాణ్యమైన విత్తనాలు పురుగు మందులు ఎరువులు విక్రయించవలెనని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో సందీప్ కుమార్, ఏఈవోలు, డీలర్లు పాల్గొన్నారు.





# అరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్:రూ.43,940 నగదు స్వాధీనం

## -మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ నరేష్‌కుమార్

*మిర్యాలగూడ, జూన్ 28 ప్రభాతవార్త*

పేకాట అడుతున్న అరుగురు వ్యక్తులను మిర్యాలగూడ రూరల్‌పోలీసులు అరెస్ట్ చేశారు. మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ నరేష్‌కుమార్‌తెలిపిన వివరాల ప్రకారం..నసీర్‌పాషా, ఫయాజ్, రాయుడు, షబ్బీర్, లతీఫ్, చైతన్యలు మిర్యాలగూడ మండలం అవంతీపురంలోనిడంపింగ్‌యార్డు వద్ద పేకాట అడుతున్నట్లు అందిన సమాచారం మేరకు అకస్మికంగా దాడి చేయగా అరుగురు వ్యక్తులు పట్టుబడినట్లుతెలిపారు. వారి వద్ద నుండి రూ.43,940 నగదు, ఒక సెల్‌ఫోన్, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకుకేసు నమోదు చేసుకొని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కృషి చేస్తా

## -మిర్యాలగూడ డిఈ శ్రీనివాస్

*మిర్యాలగూడ, జూన్ 28 ప్రభాతవార్త*



మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ పరిధిలోని వినియోగదారులందరికి నాణ్యమైన మెరుగైన విద్యుత్‌ను అందించేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని మిర్యాలగూడ డిఈ(అపరేషన్) ఏ.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో అ యన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో వ్యవసాయ, వ్యా పార వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు చెందిన వినియోగదారులు అధికం ఉన్నారని, డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారులు, సిబ్బంది సమన్వయ సహకారంతో సమస్యలను తెలుసుకుంటూ తక్షణమే స్పందించి తమ పరిధిలో పరిష్కారమయ్యే వాటిని ఎక్కడికక్కడే పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు.తమ పరిధిలో పరిష్కారం కాని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పనిచేస్తానన్నారు. నిర్దేశితలక్ష్యాలకనుగుణంగా రెవిన్యూ లోటు లేకుండా పనిచేయడంతో పాటు, సంస్థ మనుగడకు దోహదపడే అన్ని వరుల సమీకరణలో ఉద్యోగులుసిబ్బంది పనిచేయాలన్నారు. లైన్‌మెన్‌లు క్షేత్రస్థాయిలో ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్‌లైన్లను పరిశీలించి సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యుత్ ప్రమాదాల నియంత్రణకు క్షేత్రస్థాయిలో సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా అయనను కార్యాలయంలో పలువురు ఉద్యోగులు, యూనియన్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎడిఈ కోడిరెక్క రవికుమార్, సబ్‌ఇంజనీర్ కృష్ణారెడ్డి తదతరులున్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పలకలను పంపిణీ చేసిన మధుకర్ గౌడ్

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు తునికి మధుకర్ గౌడ్ పలకలను, స్కెచలను, వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తునికి సులోచన, అంగన్వాడీ ఆయా కోట మాధవి, కోట సరిత, కోట రేఖ, కోట సంతోష, గుండ బోయిన రమాదేవి, డి.మహేశ్వరి, డి.అనూష తదతరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి

## సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు

మోతె,28జూన్,(ప్రభాతవార్త):



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు డిమాండ్ చేశారు.శుక్రవారం మోతె మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామపంచాయతీలఅఓని పిఎన్ఆర్ గార్డెన్‌లో జరిగిన సిఐటియు మోతె మండల జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.కేంద్రంలో గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందన్నారు. అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక వర్గం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.గ్రామ పంచాయతీ కార్మికులు,భవన నిర్మాణ,తదితర రంగాల్లోని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకిస్తూ జులై 10న దేశవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామ ప్రధాన సెంటర్‌లో నూతనంగా నిర్మించిన సిఐటియు జెండాను సీనియర్ నాయకులు గుంటగాని ఏసు ఆవిష్కరించారు.భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు ములుకూరి గోపాల్‌రెడ్డి,సిఐటియు సీనియర్ నాయకులు గుంటగాని ఏసు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కిన్నెర పోతయ్య, గ్రామ పంచాతీ, సిఐటియు,వివిధ సంఘాల యూనియన్ మండల అధ్యక్షులు,నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు

పెన్‌పహాడ్,28జూన్,(ప్రభాతవార్త):



సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డ్రైడే సందర్భంగా సీజనల్ వ్యాధులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లోని ప్రజలు ఎవరి ఇంటిముందు వారు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు ,ఈగలు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు నివారణ చర్యలు చేపట్టాలని,నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తెలిపారు.అదేవిదంగా పాడుబడిన వస్తువుల్లో పాత సామాగ్రిలోల వర్షపునీరు నిల్వలను తొలగించుకోవాలని సూచించారు. ఇంటిముందు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దోమల బారిన పడకుండా చూసుకోవాలని, అందుకు ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ నరేష్, హెచ్ఏ వెంకటరమణ, సూపర్వైజర్ సైదులు, ఏఎన్ఎంలు వీరమ్మ, దుర్గ భవాని, పంచాతీ కారోబార్ శ్రవణ్,తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రకు మండలంలో అడుగడుగున ఘనస్వాగతం, మద్దతు


రాజాపేట (ప్రభాతవార్త):



ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని యాదగిరిగుట్ట నుండి శుక్రవారం పాదయాత్రగా రాజాపేట మండలానికి వచ్చిన వారికి అడుగడుగున ఘన స్వాగతం పలికి మద్దతు తెలిపారు. సుమారు 18 కిలోమీటర్ల పాటు రాజాపేట మండలంలో ఈ పాదయాత్ర సాగగా కల్వపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేనులు, కల్వపల్లి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. యూత్ కాంగ్రెస్ రాజాపేట మండల అధ్యక్షుడు ఇంజ నరేష్ ఆధ్వర్యంలో స్వాగతం పలికి వెంట నడిచారు. బసంతపురం రాజాపేట పాముకుంట సింగారం గ్రామాల గుండా పాదయాత్ర సాగగా రాజాపేట పట్టణ కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో చేనేత శాలువాలతో సత్కరించి వారి వెంట నడిచారు. మంగళహారతులతో మహిళలు స్వాగతం పలికారు. బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రాగానే తమ మొక్కులు చెల్లించుకుంటామని మండల ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నమిల కేదారి, గౌటే లక్ష్మణ్, అంకతి బాలయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత, నరెశెట్టి కనకయ్య, ఆకిరెడ్డి రమేషన, రేణిగుంట అధ్యక్షులు బొద్దుల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీవీ నరసింహారావుకు ఘన నివాళులు

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):



హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని పీవీ ఘాట్‌లో పూర్వ ప్రధాని పివి నరసింహారావు జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పివి నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. పీవీ నరసింహారావు సంస్కరణలు అమలు చేయకపోయుంటే దేశం ఇవాళ ఈ స్థితిలో ఉండేది కాదన్నారు. భారతదేశ చరిత్ర ఉన్నంతకాలం పివి చరిత్ర నిలిచి ఉంటుందన్నారు. పీవీ నరసింహారావు గొప్ప సంస్కరణల శీలి అన్నారు. ఆయన మేధావి కాబట్టే అద్భుతమైన పాలన అందించారన్నారు. స్థిత ప్రజ్ఞుడు బాహుభాషా కోవిదుడు, నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి, పూర్వ ప్రధాని పివి నరసింహారావు ఆశయాలు సాధించాలన్నారు.



# సూర్యాపేట వార్త

# ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

(ప్రభాతవార్త, సూర్యాపేట):



1969 ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రహరి రామరాజు అన్నారు. శుక్రవారం తెలంగాణ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డిని హైదరాబాదులోని ప్రజాభవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సమస్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. డిమాండ్లకు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. చిన్నారెడ్డి కలిసిన వారిలో ఉపాధ్యక్షులు వనం చంద్రమౌళి, కే.సీతారాం రెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మి నారాయణ, కోశాధికారి నరేంద్రనీ, విద్యాసాగర్, సభ్యులు కొత్తూరు వెంకటేశ్వర్లు, ముత్తినేని వెంకటేశ్వర్లు, చిత్రం భద్రమ్మ, బంధు రుద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైస్ ఎంపిపి ఘన సన్మానం

పెన్‌పహాడ్,28జూన్,(ప్రభాతవార్త):



మండలంలోని ఎంపిటిసిల పదవికాలం వచ్చేనెల 3వ తారీఖుతో ముగుస్తుండగా, మండల వైస్ ఎంపిపి దూపహాడ్ ఉమ్మడి, లింగాల గ్రామాల ఎంపిటిసి గార్లపాటి సింగారెడ్డిని శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో చివరి సర్వసభ్య సమావేశానికి హాజరైన సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి సింగారెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సన్మానించినవారిలో మాజి సర్పంచ్ మామిడి వెంకన్న,నాయకులు దాచేపల్లి సుధాకర్,మామిడి సైదులు,రణపంగ సైదులు, కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ,వివిధ గ్రామాల మాజి సర్పంచులు పోదిల నాగార్జున,భైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## యదేచ్ఛగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణా

పెన్‌పహాడ్,28జూన్,(ప్రభాతవార్త):

మండలంలో ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతోంది. కాగా దోసపహాడ్ మూసి నుండి సూర్యాపేట వైపు అక్రమంగా ఇసుకు రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను ఆర్డీఓ శుక్రవారం పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాగా వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో చర్యలు తీసుకు ఒటారా..వాటిని వ దిలేస్తారా తెలియక ప్రజలు నిర్గాంతపోతున్నారు.పలువురు ఈ అక్రమ ఇసుక రవాణాపై స్థానిక పోలీసులు ,మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.ఈ సంఘటనపై పోలీసులను ఆరా తీస్తే అవి తాము పట్టుకోలేదని ఆర్డీవో పట్టుకున్నాడని చెప్పడం విశేషం.పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేస్తారో లేదో వేచి చూడాల్సిందే....



యాదాద్రి భువనగిరి వార్త

# కొలనుపాకలో మఠం అభివృద్ధికి కృషి

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు మండలం కేంద్రం కొలనుపాకలో మఠంకు అభివృద్ధి కృషికి సహకరించాలని ఆలేరు కురుమ సంఘం అధ్యక్షులు బండ పర్వతాలు అన్నారు. శుక్రవారం కొలనుపాక గ్రామంలో కురుమ సంఘం ముఖ్య కార్యకర్తల వీరమల్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంకు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కురుమ కులస్తులందరూ కురుమ మఠంను సుమారుగా 4 ఎకరాల 14 గుంటలు భూమిని పరిశీలన చేశాము అని, భూమి అన్యాక్రాంతం కాకుండా కురుమ మఠం అభివృద్ధి కోసం కృషి చేయాలని కురుమ కులస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, మంగ నర్సింహులు, పెరపు రాములు, కుళ్ళ నరసింహులు, పిక్క శ్రీనివాస్, కొలనుపాక కురుమ సంగ సభ్యులు పెద్ద కురుమ వగ్గు సోమరాజు, మండల కురుమ సంఘం




ఉపాధ్యక్షుడు మలుగా సాయిలు, వగ్గు మల్లేషం, పోతరాజు బలరాం, మాలుగా సత్తయ్య, వగ్గు మహేషన, బండ శ్రీశైలం, కొన్నె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు తగ్గించాలి

మోటకొండూరు ప్రభాతవార్త:

మోటకొండూర్ ప్రైవేట్ స్కూల్స్ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని బీఆర్ఎస్ యువజన విభాగం ఆలేరు నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ జీవిలికపల్లి వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో శుక్రవారం సిఆర్పి సత్తిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రైవేటు పాఠశాలలోని అధిక ఫీజులు వసూలు చేస్తున్న నేపథ్యంలో, పాఠశాల ఆవరణలోనే పాఠ్య పుస్తకాలు స్కూల్ యూనిఫార్మ్స్ పై కూడా అధిక డబ్బులను వసూలు చేస్తున్నారు అని తల్లిదండ్రులు ఆరోపించారు. వారిపై కఠిన చర్యలు



తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొట్ల ప్రశాంత్, బొట్ల పాండు, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్యను కలిసిన రాజాపేట బీఆర్ఎస్ నాయకులు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి రాంరెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ ప్రముఖులు శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పుష్పగుచ్ఛం శాలువాతో బీర్లను సత్కరించి రాజాపేట మండల అభివృద్ధి కోసం, పలు పనుల మంజూరి కోసం సమస్యల గురించి మదర్ డైరీలో జరుగుతున్న విషయాలపై మాట్లాడారు. కాగా బీర్ల ఐలయ్యను కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గొల్లపల్లి రామ్ రెడ్డి మినహా మిగతా నాయకులైన వైస్ ఎంపీపీ కాయితీ శ్రీనివాస్ రెడ్డి, ఆర్కాల గాల్ రెడ్డి, మోత్కుపల్లి ప్రవీణ్, పాండవుల భాను గౌడ్, స్వామిలు తన అనుచర వర్గంతో జూలై 5వ తేదీన బీఆర్ఎసన పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. కొన్ని కారణాల వల్ల బీర్ల ఐలయ్యను కలువని బీఆర్ఎస్ పార్టీ పెద్దలు మరికొంతమంది రాజాపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఎస్సీ సెల్ నాయకులు మోత్కుపల్లి



ప్రవీణ్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని వీడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేరుతున్నారనే విషయాన్ని ఆయన విలేకరులకు తెలియజేశారు. ఈ సంఘటనలతో రాజాపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీ క్యాడర్ అయోమయంలో పడిపోయింది. తీవ్ర చర్చ నెలకుంది.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన శిశు సంక్షేమ శాఖ అసిస్టెంట్ సెక్రటరి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామం అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం కేంద్ర ప్రభుత్వ స్త్రీ శిశు సంక్షేమ శాఖ అసిస్టెంట్ సెక్రటరీ గామినీ సింగ్లా సందర్శించారు. అక్కడ మాతా శిశు సంక్షేమానికి సంబంధించిన సేవలను ఆమె పరిశీలించారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణను, పిల్లల మానసిక, శారీరక అభివృద్ధిని, ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ విధానాన్ని, ఒక పూట సంపూర్ణ భోజనం, పోషణ్ ట్రాకర్ యాప్ పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట జడ్పీటీసీ తోటకురి అనూరాధ, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఎన్.మోతి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిడిపిఓ చంద్రకళ, సూపర్వైజర్లు జంగమ్మ తదితరులు ఉన్నారు.

## వాసాలమర్రి గ్రామ పాల సంఘం చైర్మన్‌గా పోగుల శ్రీనివాస్ ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పాల సంఘం చైర్మన్‌గా పోగుల శ్రీనివాసును ఎన్నుకున్నారు. నూతన డైరెక్టర్లుగ పలుగుల బిక్షపతి లక్కాకుల నరసింహులును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్, డైరెక్టర్లను సన్మానించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ.. పాల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పాల సంఘం చైర్మన్లు పలుగుల వెంకటేశ్వర్లు, ఎరుకలి శ్రీనివాస్, పలుగుల మల్లేష్, మారబోయిన రాజు యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మధు, గోనె శ్రీనివాస్, కొండ అంజయ్య, పలుగుల దేవేందర్, పోగుల రామచంద్రం, ఎరుకలి రాజు గౌడ్, పలుగుల నాగేష్, పలుగుల రవి, సెక్రెటరీ దుడక బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత ట్యూషన్ ప్రారంభోత్సవం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని సంఘమిత్ర సేవా సమితి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు బొట్ల సంపత్, సహకారంతో సంఘమిత్ర సేవా సంఘం సభ్యులు, జిల్లా సభ్యులు కంతుల శంకర్ సంఘమిత్ర సేవా సమితి ఉచిత ట్యూషన్ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఈనెల 25 నుండి ప్రారంభమైన సంఘమిత్ర సేవాసమితి ఉచిత ట్యూషన్ కార్యక్రమమును విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుళ్ళ సిద్ధులు, బోడ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరి పట్టణంలోని జగ్జీవన్ రావ్ చౌరస్తాలో శుక్రవారం కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పివి నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్, పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పుట్ట గిరిష్ కుమార్, గాంధీభవన్ అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ కౌన్సిలర్ ఎండి.సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సూరేపల్లికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

### ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిరంజీవి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరి జిల్లా కేంద్రం నుంచి సూరేపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిరంజీవి శుక్రవారం భువనగిరి బస్ స్టేషన్ కంట్రోలర్ లింగయ్యకు వినతిపత్రం అందజేశారు. యాద గిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీని వాస్‌లకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వారు స్పందించి సూరేపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట నరసింహారెడ్డి, మురళి, ప్రభాకర్, నవీన్, మహేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సదుపాయాలను ఉపయోగించుకోవాలి

మేళ్లచెరువు జూన్ 28 (ప్రభాతవార్త)

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానో పాధ్యాయులుగా కాకుమాను వెంకటరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన హెచ్ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఉచిత భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత ఏకరూప స్కూల్ డ్రస్సులు, ఇంకా అనేక సదుపాయాలను, రాయితీలను గ్రామంలో ఉన్న విద్యార్థులంతా ఉపయోగించుకోవాలని అన్నారు. ఒక్క రూపాయి ఫీజు లేకుండా, రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని గ్రామంలో గల విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లో



చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో పొనగండ్ల నారపురెడ్డితోపాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

హుజూర్ నగర్ వార్త

# ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన విజయదుర్గ

నేరేడుచర్ల జూన్ 28 (ప్రభాతవార్త)



నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ ఆలయంలో అమ్మవారు శుక్రవారం ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారిని శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూలమాలలతో, ఆభరణాలతో ఆకర్షణీయంగా అలంకరించడంతో భక్తులను ఆకట్టుకుంది. ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను తీసుకున్నారు.

# మేళ్లచెరువు జిపి కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఫరీద్

మేళ్లచెరువు జూన్ 28 (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన మేళ్లచెరువు గ్రామ పంచాయితీలో శుక్రవారం మునగాల నుంచి బదిలీపై వచ్చిన మహ్మద్ అబ్దుల్ ఫరీద్ గ్రామ పంచాయితీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఫరీద్ మాట్లాడుతూ మేళ్లచెరువు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేందుకు ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు. పుర వీధుల పరిశుభ్రత, వీధిలైట్లు, త్రాగునీరు, మొక్కల పెంపకం పట్ల ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గోపి, ఇక్కడ ఇంఛార్జ్ కార్యదర్శిగా పని చేసిన హేమ్లతండా కార్యదర్శి కనిశెట్టి నాగేంద్రబాబుతోపాటు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జీవిత బీమా అవగాహన దినోత్సవం

నేరేడుచర్ల జూన్ 28 (ప్రభాతవార్త)



జాతీయ జీవిత బీమా అవగాహన దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జీవిత బీమా ఏజెంట్లను ఘనంగా సన్మానించారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ, పరిసర ప్రాంతాల్లో ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలకు జీవిత బీమా కల్పిస్తూ సేవలను అందిస్తున్న బీమా ఏజెంట్లు వీరమల్ల సత్యనారాయణ, గుంటి శ్రీనివాసరావు, ఉమ్మడి రామ సీత మరియు జీలకర్ర రామస్వామి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు, కార్యదర్శి జీలకర్ర రామస్వామి, సుంకర క్రాంతికుమార్, ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, సభ్యులు గుండెడ్డి సైదిరెడ్డి, యారవ సురేష్, చిత్రం విశ్వనాథ్, మాతంగి సైదులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ రూ.5 లక్షలు ఆర్థిక సహాయం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 28 (ప్రభాతవార్త)



సీనియర్ జర్నలిస్ట్ ఎకల సైదులు గౌడ్ అనారోగ్య కారణాల వల్ల అకాల మరణం చెందడం బాధాకరమని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం ఎలక సైదులు కుటుంబాన్ని వారు పరామర్శించి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పంపిన రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అవినీతి, అన్యాయం, అక్రమాలు, దౌర్జన్యంపై నిరంతరం పోరాటం చేసిన సైదులు ఈ విధంగా అకాల మరణం చెందటం కాంగ్రెస్ పార్టీకి, సమాజానికి కూడా నష్టంగా భావిస్తున్నామన్నారు. వారి మరణం పట్ల ఉత్తమ్ దంపతులు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఈ సందర్భంగా వారి కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వంగవీటి రామారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, బెల్లంకొండ వెంకటనారాయణగౌడ్, వెంకటేశ్వర్లు, బాషా, రామారావు, సైదులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో గ్రామాల అభివృద్ధి

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 28 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసన సభ్యులు, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరు చేసిన నిధులద్వారానే గ్రామాలు అభివృద్ధి పథంలో ఉన్నాయని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుండి మంజూరైన రూ.10 లక్షలతో సిసి రోడ్డు పనులకు బూరుగడ్డ పిఏసిఎస్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు, సిసి డ్రైనేజీల నిర్మాణ పనులు మంత్రి ఉత్తమ్ సహకారంతో పూర్తి చేసి గ్రామాలన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో ముందుకెళుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, ఎంపిటిసి మచ్చ వెంకటేశ్వర్లు, యరగాని నర్సింహారావు, సత్యనారాయణ, మౌలానా, ఇబ్రహీం, సయ్యద్ అజ్మతుల్లా, జోగేశ్వరరావు, పిచ్చయ్య, గౌస్, గల్లా శ్రీనివాస్, మక్క ఆదినారాయణ, మల్లేష్, మొయినుద్దీన్, నాగరాజు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులంతా ఆరోగ్యమును ఇచ్చే ఆహారమునకు సంబంధించిన పంటలను పండించాలి

మేళ్లచెరువు జూన్ 28 (ప్రభాతవార్త)

స్థానిక మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో శుక్రవారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాసగౌడ్ మాటాడుతూ రైతులంతా ప్రజలకు ఆరోగ్యమును ఇచ్చే పోషక ఆహారములు గల పంటలు పండించాలని కోరారు. రైతులు ముఖ్యంగా పండించే వరి, పత్తి, మిర్చితోపాటు రాగులు, సజ్జలు, జొన్నలు, ఉలవలు, కందులు, పెసలు ఇలాంటి వివిధ రకాల ఆహారములకు సంబంధించిన పంటలను పండించేందుకు శ్రద్ధ చూపాలన్నారు. వీటితో పాటు మామిడి, అరటి, బొప్పాయి, నిమ్మ, జామ ఇంకా అనేక రకాల ముఖ్యమైన పండ్లను పండించే విధంగా పండ్ల తోటలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వీటితో పాటు అన్ని రకాల ఆకుకూరలు, టమాట, బీర, దోస, సొర, కాకర ఇంకా వివిధ రకాల కూరగాయలను పండించేందుకు ప్రాధాన్యత ఇచ్చినట్లయితే రైతులకు ఆదాయం పెరుగుతుందని, ఆర్థికంగా బలపడవచ్చని అన్నారు. నాణ్యమైన విత్తనాల ఎంపిక గురించి, పచ్చిరొట్ట ఎరువుల గురించి, ఎరువులు, పురుగుమందుల వాడకం గురించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించే ముఖ్యమైన విషయాల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ సమావేశంలో రైతుల సంఘం నాయకులు, వ్యవసాయశాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రైతులకు బ్యాంకు రుణాలను పూర్తి స్థాయిలో మాఫీ చేయాలి

మేళ్లచెరువు జూన్ 28 (ప్రభాతవార్త)

మండలకేంద్రమైన మేళ్లచెరువులో శుక్రవారం జరిగిన రైతు సంఘాల సిపిఎం, సిఐటియు సమావేశంలో మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నేటి వరకు ఉన్న బ్యాంకులో ఉన్న రుణాలను పూర్తి స్థాయిలో మాఫీ చేసి రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. 2018 నుంచి తీసుకున్న రుణాలు మాత్రమే మాఫీ చేస్తామని, 2018 కన్నా ముందు తీసుకున్న రుణాలను మాఫీ చేయడం సాధ్యం కాదని రక రకాల కండిషన్లను రకరకాల రూల్స్‌ను పెట్టడం భావ్యం కాదని, రైతు పేరుతో బ్యాంకులో ఉన్న రుణాల మొత్తాన్ని మాఫీ చేయాలని కోరుతూ మండల అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో వెంకటరెడ్డి, శంభిరెడ్డి, అశోక్, శ్రీనివాస్, నర్సింహారావు, రామిరెడ్డి, సైదానాయక్, ఉస్మాన్, లక్ష్మమ్మ, మరియమ్మతోపాటు అన్ని గ్రామాలకు చెందిన రైతు సంఘాల నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవార్లకు సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు

మేళ్లచెరువు జూన్ 28 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారి సన్నిధిన, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మహాలక్ష్మీదేవి అమ్మవార్ల సన్నిధిన సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో కొం కపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పున్నమి పాల చైర్మన్‌గా పయ్యావుల ఎల్లయ్య

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం బొందుగుల గ్రామంలోని పున్నమి పాల కేంద్రంలో నూతన పాలకవర్గ చైర్మన్‌గా శుక్రవారం పయ్యావుల ఎల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాలక వర్గం డైరెక్టర్లుగా ఎర్ర బాలకిషన్, గంగరమైన కర్ణాకర్ ఎన్నిక అయ్యారు.

# వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*నాగారం 28 ప్రభాతవార్త*

నాగారం మండల కేంద్రంలో గ్రామస్తుల తాగునీటి సమస్య తీర్చడం కోసం ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం స్థానిక శాసన సభ్యులు మందుల సామెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో తాగునీటి సమస్య ఉందని దృష్టికి తీసుకవచ్చారని అన్నారు. వెంటనే తన సొంతంగా ఐదు లక్షలు కేటాయించి వాటర్ ప్లాంట్ నిర్మాణం చేయించానని అన్నారు. ప్రజల తాగునీటి సమస్యను తీర్చడం మనసుకి ఎంతో సంతోషానిచ్చిందని అన్నారు. ఈ జీవితాన్ని ప్రజా సేవకి అంకితం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య, సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, జాజుల వీరయ్య, వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



ఎల్మకంటి సోమయ్య, గ్రామశాఖ అధ్యక్షులు దశరథ, నాయకులు విక్రమ్, పరుశరాములు, సైదులు, సోమయ్య, మల్సూర్, అంజయ్య, చంద్రశేఖర్, లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మందుల సామేలు శుక్రవారం పంపిణీ చేశారు. 27 చెక్కులను అర్హులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంజయ్య, జడ్పీటీసీ సభ్యురాలు జ్యోతి అయోధ్య, పీఏసీఎస్ ఛైర్మన్ నిరంజన్ రెడ్డి, జడ్పి కో ఆప్షన్ సభ్యులు జోసెఫ్, తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

## ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

*తిరుమలగిరి సాగర్, జూన్ 28, ప్రభాతవార్తః*



ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండలం రాజవరం గ్రామం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగాల వెంకట్రాములు ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి అయన ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం అయన అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఉద్యోగ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు, సన్మాన గ్రహిత దంపతులు జంగాల వెంకట్రాములు, లక్ష్మమ్మకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వెంకట్రాములు ఈ ప్రాంతంలో ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయులుగా 35 సంవత్సరాలు విద్యార్థులకు సేవలందించారని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాము, రాజవరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సైదులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది ప్రసాద్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు కల్పించాలి

## -ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధని

*మాడ్గులపల్లి/వేములపల్లి ప్రభాతవార్త:*



ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధని అన్నారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో శుక్రవారం మాడ్గులపల్లి మండలంలోపి పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి ఆసుపత్రులలో అందిస్తున్న సేవలు మౌలిక సదుపాయాలపై సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అసుపత్రులలో పరిసరాలను మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆసుపత్రులలో వాచ్మెన్‌ను నియమించి విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు తంగెళ్ల నాగమణి, ఐద్వా నాయకులు పిండి నాగమణి, పిండి ఇందిరమ్మ, మంగమ్మ, సుజాత, పెంటమళ్ళ సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

*తుంగతుర్తి, జూన్ 28 ప్రభాతవార్త:*



మొట్టమొదట పార్లమెంటు సమావేశానికి హాజరైన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. తదానంతరం తాను ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చేడే మహేందర్, కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు కోరి కొప్పుల నరేష్, మద్దిరాల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షుడు పులిగిల్ల లింగన్న, భువనగిరి పార్లమెంటు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యం

*నాగారం 28 ప్రభాతవార్త*



అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసినప్పుడే మండల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపిపి కూరం మణి వెంకన్న అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రెవెన్యూ, విద్యుత్, మండల పరిషత్ శాఖలు అభివృద్ధి విషయంలో ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటాయని అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. ప్రత్యేక అధికారులు గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపిడిఓ శ్రీనివాస్, ఇరిగేషన్ డిఈ పిచ్చయ్య, ఎంపిటిసిలు చింతరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఈరెటి స్వప్న, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే చివరి మండల సర్వసభ్య సమావేశం

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

నేడు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరుగునున్నట్లు ఎంపీడీవో శంకరయ్య తెలిపారు. ఎంపీటీసీలు, జడ్పిటీసీ పదవీ కాలం ముగస్తుండడంతో శనివారం జరిగే మండల సర్వసభ్య సమావేశం చివరి సర్వసభ్య సమావేశం కానున్నది.... 11 గంటలకు సమావేశం ్రపారంభం అవుతుందని, ఈ సమావేశానికి గ్రామాల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా తమ పూర్తి నివేదికలతో మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ సమావేశం జరిగేదని, ఈసారి ఇదే చివరి సమావేశం కావడంతో ఎంపీటీసీలు హాజరు కావాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారం గురించి చర్చ జరుగుతుంది కాబట్టి వివిధ రకాల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని కోరారు.

# పెద్దవూర పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

*పెద్దవూర, జూన్ 28 ప్రభాతవార్త:*

పెద్దవూర పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా జిల్లా ఎస్పీ శుక్రవారం పోలీస్‌స్టేషన్ సిబ్బంది గౌరవ వందనం నిర్వహించారు. అనంతరం డీఎస్పీ రాజశేఖర్, సీఐ బీసన్న, పెద్దవూర ఎస్ఐ వీరబాబులతో సమావేశమై మండలంలోని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. హైవేపై జరుగుతున్న ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి అక్రమ రవాణా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల పరిధిలోని గ్రామాల గురించి పోలీస్‌స్టేషన్ పరిధిలోని నేరాల గురించి ఎస్ఐని, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఎస్పీ రాజశేఖర్, సీఐ బీసన్న, పెద్దవూర ఎస్ఐ వీరబాబులు ఉన్నారు.



# టిక్కెట్ల వ్యవహారాల్లో విజ్ఞాన ప్రదర్శనలు చూపించిన వ్యక్తి

**దేవస్థాన కార్యనిర్వహణాధికారి కొరడాకు గురైన కాంట్రాక్టర్‌కు టెండర్ రద్దు చేయుటకు తగు నోటుసులు జారీ**

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వేంచేసి ఉన్న స్వయంభూ శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దర్శనార్థం నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఇదే అదునుగా చేసుకుని కొందరు ప్రబుద్ధులు విజ్ఞాన ప్రదర్శనలు ప్రదర్శింస్తుంటారు. ఇటువంటి వారి చేష్టలు పసిగడుతున్న కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావును తనదైన శైలీలో కొరడా జులిపిస్తున్నారు. తాజాగా యాదగిరీషుని సన్నిధికి శుక్రవారం ఉదయం హైద్రాబాద్‌కు చెందిన సుధాకర్‌రావు అనే భక్తుడు కుటుంబసమేతంగా దర్శనం నిమిత్తం రాగా .. టిక్కెట్ తీసుకోవాలని ఎస్‌పీఎఫ్ సిబ్బంది సూచించారు. సదరు భక్తుడు మేము ముందే టిక్కెట్లు తీసుకున్నామని, గోల్డెన్ క్యూలైన్ నందు కొబ్బరికాయలు కొట్టు ప్రదేశం వద్ద ఉన్న ఓ వ్యక్తి అట్టి టిక్కెట్లను తీసుకున్నాడని, దేవస్థానం ఉద్యోగి అనుకుని టిక్కెట్లను అందజేశామని సమాధానం ఇచ్చారు. దీంతో ఎస్‌పీఎస్‌సిబ్బంది సీసీ కెమెరా పుటేజీను పరిశీలించగా అర్ధభాగం కొబ్బరి చిప్పల సేకరణ కాంట్రాక్టర్ కింద పనిచేసే టంటం వెంకటేష్ అనే వ్యక్తి భక్తుల వద్ద నుంచి టిక్కెట్లు సేకరించి అవే టిక్కెట్లను మరికొందరు భక్తులకు విక్రయిస్తున్నాడని గమనించారు. వెంటనే వెంకటేష్‌ను అదుపులోకి తీసుకుని పరిశీలించగా టిక్కెట్ల లభ్యమయ్యాయి. విషయాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావుకు తెలియజేయగా .. భక్తుల నుంచి టిక్కెట్‌లు వసూలు చేస్తూ వాటిని తిరిగి విక్రయించుటకు ప్రయత్నించి తిరిగి విక్రయించుటకు పాల్పడి దేవస్థానం ఆదాయానికి నష్టం కలిగించి అవకతవకలకు పాల్పడిన టంటం వెంకటేష్ అనే వ్యక్తిపై తగు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఇట్టి ఘటనకు కారణమైన సదరు కాంట్రాక్టర్ బిట్టు కిషోర్‌కు సైతం టెండర్ రద్దు చేయుటకు తగు నోటీసు జారీ చేశారు.

# ప్రజా పాలన ఆర్జీల సవరణలకు పాట్లు

## మొరాయిస్తున్న ఆన్‌లైన్ సర్వర్

## దరఖాస్తు ఫారాల కొరతతో ఇబ్బందులు

*పోచమ్మ మైదాన్, జూన్ 28, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రజా పాలన 6 గ్యారంటీల దరఖాస్తులకు అనూహ్య స్పందన లభించింది. కాగా ఎన్నికల నియమావళి కారణంగా ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ, అలాగే దరఖాస్తుల సవరణలకు బ్రేక్ పడిన విషయం తెలిసిందే. కాగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా ప్రాంత పరిధిలోని కేంద్రాల్లో ఆరు గ్యారంటీల నూతన దరఖాస్తులతో పాటు సవరణల కొరకు ఆర్జీలు స్వీకరించబడుతున్నాయి. ఈ క్రమంలోనే సవరణ కోసం ప్రజలు బారులు తీరుతున్నారు. గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థతో పాటు వరంగల్, హన్మకొండ, ప్రాంతాల్లోని గ్రేటర్ వరంగల్‌కు చెందిన మీ సేవ కేంద్రాలు దరఖాస్తు దారులతో కిటకిటలాడుతున్నాయి. ఉదయం 9 గంటలకే కేంద్రాల వద్ద క్యూలైన్లు కడుతున్నారు. బల్దియా ఏర్పాటు చేసిన కేంద్రాలు జనంతో కిక్కిరిస్తున్నాయి. జీరో కరెంట్ బిల్లు, రాయితీ గ్యాస్ సిలిండర్ లబ్ది కోసం వేలాది మంది వేచి ఉంటున్నారు. కొన్ని చోట్ల ప్రజా పాలన ఆర్జీల సవరణలు చేసేందుకు కొంతమంది కంప్యూటర్ ఆపరేటర్లు తీవ్ర జాప్యం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన అధికారిక వెబ్ సైట్లపై పూర్తిగా అవగాహన లేని వారిని నియమించడం పట్ల తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఉర్సు సిఆర్‌సి సెంటర్, వరంగల్ హెడ్ పోస్టాఫీసు, పోచమ్మ మైదాన్, నయాం నగర్, సుబేదారి, మీ-సేవ కేంద్రాల వద్ద సవరణలు ఆలస్యమవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. అంతర్జాలం సిగ్నల్ సరిగ్గా లేకపోవడంతో దరఖాస్తు దారులు చరవాణులక ఓటిపి నెంబర్లు సకాలంలో రావడం లేదంటున్నారు. గ్రేటర్ నగరంలోని 66 డివిజన్లలో ప్రజాపాలన ఆర్జీలు సుమారు 1.05 లక్షలు వచ్చాయని, ఇందులో 30-35వేల దరఖాస్తుల్లో తప్పులు దొర్లాయని సమాచారం. దీంతో సవరణలకు మరోమారు అవకాశం ఇచ్చారు.

**దరఖాస్తు ఫారాల కొరతతో ఇబ్బందులు**

ఆరు గ్యారంటీల దరఖాస్తు ఫారాలు ఉన్నాయని, అధికారులు, లేదు.. కొరత ఉందని మీ సేవలో రూ.10 చొప్పున విక్రయిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా గతంలో దరఖాస్తు చేసిన ప్రజాపాలన ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో తెరుచుకోవడం లేదని, కొత్తగా మళ్లీ నమోదు చేసుకోవాలని మీ సేవ కేంద్రాల ఉద్యోగులు చెబుతున్నారు. దరఖాస్తు ఫారాల కోసం ప్రజల ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కూడా గ్రేటర్ వరంగల్ నగరంలో ఉచితంగా దరఖాస్తు పత్రాలు పంపిణీ చేసిందని అదేవిధంగా మళ్లీ అందించాలని ఇతర పార్టీల నాయకులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వంశపారంపర్య అర్చకులను గుర్తించండి

*పోచమ్మ మైదాన్, జూన్ 28, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని అతి ప్రాచీన ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీ గోవింద రాజు స్వామి ఆలయ అర్చకులు కొంతమంది వంశ పారంపర్యంగా స్వామి వారి సేవలకే అంకితమై ఉన్నారు. కాగా స్థానిక నాయకులు కుట్ర పూరితంగానే తర తరాలుగా వంశపారంపర్యంగా సేవలు అందిస్తున్న అర్చకులను పక్కన పెట్టి కొత్తవారికి ప్రాధాన్యత ఇవ్వడం పట్ల వారు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఈ క్రమంలోనే తమకు జరిగిన అన్యాయాన్ని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు శుక్రవారం విన్నవించారు. శుక్రవారం హన్మకొండలోని కొండా దంపతుల నివాసంలో మంత్రి సురేఖకు గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వరనయంలో ఆలయ అర్చకులు వరయోగుల మురళీ కృష్ణ స్వామి, వరయోగుల అరుణ్ స్వామి, వరయోగుల లక్ష్మణ్ స్వామి, వరయోగుల ప్రసాద్ స్వామి మొదలైన అర్చకులు సంయుక్తంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మీసాల ప్రకాశ్ ఆధ్వర్యంలో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస్ స్వామి మాట్లాడుతూ 30 ఏండ్లుగా గోవిందరాజ స్వామి దేవాలయంలో తామంతా స్వామి వారికి ప్రతి రోజు నిత్య కౌంకర్యములు, ధూప దీప నైవేద్యములు, పూజలు చేస్తూ భక్తులు ఇచేనచ కానుకల ద్వారానే తమ కుటుంబాలు పోషించుకుంటున్నామని, గత టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గోవింద రాజ స్వామి దేవాలయానికి కొత్త పాలక మండలిని ఏర్పాటు చేయడం జరిగిందని, కొత్తగా వచ్చిన పాలక మండలి వారు దేవస్థానంలో తమతో పాటు కొత్తగా ఆరుగురు అర్చకులను తాత్కలికంగా నియమించి స్వామి వారి సేవలో పాల్గొనవలసిందిగా ఆదేశించారు. అనంతరం పాలకవర్గం నియమించిన అర్చకులు దేవాలయంలో పూజా కార్యక్రమాలు సరిగ్గా నిర్వహించక పోవడంతో పాటు మద్యం సేవించి ఆలయంలో ప్రవేశించి ఆలయ పవిత్రకు భంగం కలిగించారని తెలిపారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానిక రాజకీయ నాయకులు ప్రోద్భలంతో భక్తుల నుంచి దేవాలయ అభివృద్ధి పేరిట లక్షల రూపాయలు దండుకున్నారని వారు ఆరోపించారు. ముఖ్యంగా స్వామి వారికి కైంకర్యాలను అపవిత్రం చేస్తూ ఆలయ అభివృద్ధికి అడ్డు పడుతూ వంశపారంపర్య స్వామి వారి అర్చకులమని కూడా చూడకుండా తమపై దౌర్జన్యం చేస్తూ ధర్మ విరుద్దంగా మమ్ములను ఆలయ ప్రవేశం చేయకుండా ఆటంక పరుస్తున్నారని విన్నవించారు. ఇందుకు మంత్రి సురేఖ వెంటనే స్పందించి దేవాదాయ శాఖ ఏసికి చరవాణి ద్వారా కొత్త పాలకవర్గం వారు నియమించిన అర్చకులను తొలగించాల్సిందిగా ఆదేశించారు. 30 ఏండ్లుగా విధులు నిర్వహిస్తున్న పాత అర్చకులకు ఆరనడర్ కాపీ ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అనంతరం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాల సునీతను మర్యాద పూర్వకంగా కలిశారు. ఏసి స్పందిస్తూ అతి త్వరలోనే ఈవో ద్వారా దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించుటకు ఆర్డర్ కాపీ అందిస్తామని హామీ ఇచ్చారు.

# సందే ఇద్దయ్య మృతి బాధాకరం

**...కాయితి జితేందర్‌రెడ్డి**

*చింతపల్లి,28జూన్,ప్రభాతవార్త:*



సందే ఇద్దయ్య మృతి బాధాకరం అని తీదేడు మాజి సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం తీదేడు(వెంకటంపేట) గ్రామానికి చెందిన సందే ఇద్దయ్య శుక్రవారం మృతి చెందడంతో ఆయన మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి,మృతుని కుమారుడు యాదయ్యకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఇద్దయ్య మృతి బాధాకరం అని, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని జితేందర్‌రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ దాసరి శ్రీనివాస్‌యాదవ్,పల్లెటి నర్సింహ,సందే లక్ష్మయ్య,మల్లిగారి యాదయ్య, కటపాక వెంకటయ్య,సందే చంద్రయ్య, ఉడుత లింగయ్య, సందే అంజయ్య, సందే కిరణ్,రాజయ్య,సాయి వెంకటయ్య,రామలింగం, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని వినతి

*పెన్‌పహాడ్,28జూన్,ప్రభాతవార్త:*



మండలంలోని గ్రామాల్లో ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని మండల పిహెచ్‌సి డాక్టర్ స్రవంతికి ఆశా కార్యకర్తలు శుక్రవారం వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆశ కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు నకిరేకంటి కవిత మాట్లడుతూ తాము నిర్వహించే విధులు కాకుండా అదనపు విధులు చేయిస్తు ఎటువంటి పారితోషికం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.తమచేత టిబి సర్వే, పోలీయోచుక్కలు, ఆరోగ్య మహిళ విధులు తదితర అదనపు బాధ్యతలను అప్పగించి రావాల్సిన బిల్లులు రాకుండా,కొంతరు ఆశా కార్యకర్తలకు అతి తక్కువ వేతనాలు ఇవ్వడం దారుణమన్నారు. బిల్లుల్లో కోతలు నిలిపివేయాలని,తమకు రావల్సిన వేతనాలు సక్రమంగా అందించాలని డాక్టర్‌ను కోరారు.ఆశాడే నాటికి సమస్యలను పరిష్కరిస్తామని డాక్టర్ హామి ఇచ్చారని తెలిపారు.వినతి పత్రం అందించినవారిలో ఆశ కార్యకర్తలు లక్ష్మి,గోవర్థనమ్మ, ఇందిరా,తదితరులు పాల్గొన్నారు.

# గంధమల్ల పాల సంఘం చైర్మన్‌లను సన్మానం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామ పాల సంఘం చైర్మన్ మాడిశెట్టి మహేందర్, గంధమల్ల కాలనీ పాల సంఘం చైర్మన్ బొత్త రాములు, గంధ మల్ల మల్లికార్జున పాల సంఘం చైర్మన్ జక్కుల వెంకటేశంను శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే, బీర్ల ఐలయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎలగల వెంకటేశ్వర్‌లు, ఎంపీటీసీ మోహన్ బాబు, మాజీ చైర్మన్ చాప కిష్టయ్య, నాయకులు రాజారాం నాయక్, బొత్త దయానంద్, సికోటి క్రిషన్, సడల కనకయ్య పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల నిరంతరం పర్యవేక్షణ ఉండాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే



**భువనగిరి ప్రభాతవార్త:**
సంక్షేమ వసతి గృహా పట్ల నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఆదేశించారు. శుక్రవారం ఆయన కాన్ఫరెన్స్ హాలులో వివిధ సంక్షేమ శాఖల అధికారులు, సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్‌లతో ఆయన సమావేశమై వాటి పనితీరును సమీక్షిస్తూ, వసతి గృహాలు, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. అన్ని సంక్షేమ శాఖలను సమన్వయం చేసుకొని వసతి గృహాల నిర్వహణపై స్పష్టమైన లక్ష్యాలు, సాధించే ప్రగతి పట్ల పీరియాడికల్ నివేదికలు రూపొందించాలని, అలాగే ప్రతి రెండు నెలలకోసారి మోటివేషన్ ప్రేరణ కలిగించే కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారికి సూచించారు. వసతి గృహాల నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉన్న తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ పాపారావు, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా వెనుకబడి తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, వసతి గృహాల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## హాలియా పోలీస్‌స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**హాలియా, ప్రభాతవార్త, జూన్ 28:**
నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ హాలియా పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా మండల పరిధిలో గల గ్రామాల నుంచి, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల గురించి హాలియా సీఐ, ఎస్.ఐ.లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు, హాలియా సీఐ జనార్దన్‌గౌడ్, ఎస్.ఐ. సతీష్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన నల్లగొండ జిల్లా నూతన ఎస్పీ శరత్ చంద్రపవార్

**కొండమల్లేపల్లి, జూన్ 28 ప్రభాతవార్త:**
కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసి సిబ్బంది పనితీరు, వివరాలు ఆడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసరాలు, పోలీస్‌స్టేషన్ పరిధిలోని స్థితిగతులు, పోలీస్ స్టేషన్ రికార్డుల వివరాలు, క్రైంరేటు, శాంతిభద్రతలకు, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు గురించి తెలుసుకుని మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో గౌరవంగా వ్యహరించాలని సూచించారు. రానున్న రోజుల్లో మరింత సమిష్టిగా శ్రమించాలి. గ్రామస్థాయిలో పరిస్థితులను తోతుగా అద్యయనంచేయాలి. సమస్యలు ఉత్పన్నం కాకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రామాలల్లో సమస్యలకు కారణమయ్యే వారిని గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలి. గ్రామాలు ప్రశాంతంగా కొనసాగేలా ప్రజలను సమాయత్తం చేయాలని పేర్కొన్నారు. కెటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డీఎస్పీ గిరిబాబు, కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ, కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి, పోలీస్ సిబ ్బంది



## నల్గొండ జిల్లా కేంద్ర ప్రధాన ఆసుపత్రి డాక్టర్ల చర్చలు విజయవంతం

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూన్ 28:**
జిల్లా కలెక్టర్ జిల్లా ప్రధాన ఆసుపత్రిని జిల్లా అధికారులతో తనిఖీ చేయించే విషయంలో గత రెండు రోజులుగా మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, ప్రొఫెసర్లు, విభాగాల అధిపతులు చేస్తున్న నిరసనను విరమించుకున్నారు. ఈ విషయమై శుక్రవారం నలుగురు సభ్యులతో కూడిన నల్గొండ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు, తెలంగాణ డాక్టర్ల బోధన సిబ్బంది అసోసియేషన్ బృందం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్రను అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో కలిసి చర్చలు జరిపారు. చర్చల అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర మాట్లాడుతూ.. తనతో డాక్టర్ల బృందం జరిపిన చర్యలు సఫలమంతమయ్యాయని తెలిపారు. చర్చల వివరాలను ఆయన వెల్లడిస్తూ.. శుక్రవారం నల్గొండ వైద్య కళాశాల నుండి ఇద్దరు, తెలంగాణ డాక్టర్ల బోధన సిబ్బంది అసోసియేషన్‌కి చెందిన ఖమ్మం, సూర్యాపేట వైద్య కళాశాలల నుండి వచ్చిన ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్ల బృందం తన దగ్గరికి వచ్చిందని, నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని అధికారులతో తనిఖీ చేయించే విషయం తనతో చర్చించడం జరిగిందని, చర్చల సందర్భంగా జిల్లా అధికారులతో ప్రధానాస్పత్రిని ఆసుపత్రి పర్యవేక్షకులు ఏర్పాటు చేసిన ఒక ఆర్ఎంఓతో కలిపి తనిఖీ చేసేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు ఒప్పుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. వైద్య బృందంతో జరిపిన చర్చల ప్రకారం నల్గొండ జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎంపిక చేసిన ఆర్ఎంవోతో కలిసి రేపటినుండి జిల్లా అధిలారులు యధావిధిగా నల్గొండ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన పరిపాలనపరమైన విభాగాలను తనిఖీ చేస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌తో చర్చలు జరిపిన వారిలో నల్గొండ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ జె.శ్రీకాంత్ వర్మ, ఎల్.రమేష్, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలంగాణ డాక్టర్ల బోధన సిబ్బంది అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్, జోనల్ కార్యదర్శి, సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ గిరిధర్ నాయక్, జిజిహెచ్ పర్యవేక్షకులు ప్రొఫెసర్ నిత్యానందం తదితరులు ఉన్నారు.



## చర్లగూడ ప్రాజెక్టు భూనిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భరోసా



**మర్రిగూడ, 28జూన్, ప్రభాతవార్త:**
చర్లగూడ ప్రాజెక్టు భూనిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మర్రిగూడ మండలం చర్లగూడెం ప్రాజెక్టు వద్ద శుక్రవారం ఎమ్మెల్యే భూనిర్వాసితులతో మాట్లాడారు. భూనిర్వాసితులకు తాను అండగా ఉంటానని తెలిపారు. ప్రాజెక్టు మొదలు పెట్టి పదేళ్ల అయిందని, నీళ్ల ఎక్కడినుండి వస్తాయో తెలియకుండా కెసిఆర్ మొదలు పెట్టారని విమర్శించారు. చర్లగూడెం ప్రాజెక్టు గత ప్రభుత్వం తొందరపాటు చర్యలతో భూనిర్వాసితులు రోడ్డున పడ్డారని అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయినా నీళ్ల రావని, ఇప్పటికే ప్రభుత్వం 6వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. కట్టపనులు ఆపాలంటే నిర్వాసితులు అడ్డుకుంటున్నారని, కట్ట పూర్తి చేయడం వల్ల గ్రామానికి నష్ట వాటిల్లదని, ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజి ఇప్పించే బాధ్యత తనదని ఎమ్మెల్యే భూనిర్వాసితులకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిని ఒప్పించి ఇబ్రహీంపట్నం లేదా చింతపల్లిలో ఇంటి స్థలాలు ఇప్పిస్తానని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి భూనిర్వాసితులకు భరోసా ఇచ్చారు. అంతకుముందు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల మురారి గౌడ్ ప్రథమ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం చర్లగూడ ప్రాజెక్టును సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాజి జడ్పీటిసి మేతరి యాదయ్య, ఎంపిపి గండికోట రాజమణి హరికృష్ణ, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్‌రావు, మాదగోని శ్రీనివాస్‌గౌడ్ నాంపల్లి సిఐ నవీన్‌కుమార్ సమక్షంలో ఎస్ఐ కె.రంగారెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించగా, సంబందిత ఇంజనీరింగ్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## సంపద వనాలపై దృష్టి సారించాలి

### ఏకరూప దుస్తుల పంపిణీలో జాప్యంపై ఆగ్రహం

### పాఠశాలలో హాజరు శాతం పెరగాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

**ప్రభాతవార్త, సూర్యాపేట:**
సంపద వనాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆత్మకూరు ఎస్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని అన్నారు. తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, అలాగే విద్యార్థులు చేసుకున్న కుల, ఆదాయ ధ్రువీకరణ పాత్రాలను సత్వరమే అందజేయాలని, రికార్డ్ రూమ్‌ను ఫైల్స్‌ను సరైన రీతిలో ఉంచాలని సూచించారు. జెడి ఉన్నత పాఠశాల తనిఖీలో భాగంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యా బోధనకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఆదిశగా విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. తదుపరి ప్రైమరీ పాఠశాలను సందర్శించి పిల్లలకే ఏకరూప దుస్తులు అందజేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేసి మిగిలిన పుస్తకాలను గదిలో చిందరవందరగా పడేయడంపై కలెక్టర్ అట్టి అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వినోద్ కుమార్, ఎంపీడీవో ఎండి.ఖాసీం, ఎంపీఓ సంజీవ్, జిపి కార్యదర్శులు భాస్కర్, సుధాకర్, స్వప్న, ఏపీఓ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

